RNI:TGTEL/25/A1032

ప్రత్యక్ష

# ప్రజా గొంతుక

తెలుగు దినపత్రిక

ఎడిటర్: గుండ రాజు    చీఫ్ ఎడిటర్: చింతల మధుకృష్ణ

RNI:TGTEL/25/A1032
ప్రత్యక్ష
ప్రజా గొంతుక
తెలుగు దినపత్రిక
ఎడిటర్: గుండ రాజు    చీఫ్ ఎడిటర్: చింతల మధుకృష్ణ

విలేకరులు కావలెను

తెలుగు పత్రిక రంగంలో మరో సంచలనం
వినూత్న రీతిలో వెలువడుతు విశేష ఆదరణ పొందుతున్న ప్రత్యక్ష ప్రజా గొంతుక (RNI:TGTEL/25/A1032) తెలుగు దినపత్రిక మరియు ప్రజా గొంతుక ఛానల్ కు తెలంగాణ మరియు ఆంధ్రప్రదేశ్ రాష్ట్రాలలో పనిచేయుటకు జిల్లాలో జిల్లాల వారీగా స్టాఫ్ రిపోర్టర్లు, నియోజకవర్గాల వారీ గా ఆర్సీ ఇన్చార్జులు, మండలాల వారీగా విలేకరులు కావలెను.

Cell: 9948686969 ,96763 33440

తెలంగాణ/ ఆంధ్రప్రదేశ్ సంపుటి: 01 సంచిక: 159 పేజీలు: 08 సోమవారం24నవంబర్2025

# 11 ఎకరాల భూమి విరాళం

ప్రజా గొంతుక డెస్క్ పీసీసీ చీఫ్ మహేష్ కుమార్ గౌడ్ గొప్ప మనస్సు చాటుకున్నారు. గ్రామాభివృద్ధి కోసం తన 11 ఎకరాల సొంత భూమిని విరాళంగా ఇచ్చారు. నిజామాబాద్ జిల్లాలోని తన స్వగ్రామం రహత్ నగర్ లో అభివృద్ధి పనులకు శ్రీకారం చుట్టారు.ఇందులో భాగంగా ఇంటిగ్రేటెడ్ స్కూల్ కు పది ఎకరాలు, సబ్ స్టేషన్ కోసం ఎకరా తన స్వంత భూమిని విరాళంగా ఇచ్చి దాతృత్వాన్ని చాటుకున్నారు. ఈ క్రమంలోనే టెంపుల్ కారిడార్ ను తన గ్రామం మీదుగా మంజూరు చేసినందుకు ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి, రోడ్లు, భవనాల శాఖ మంత్రి కోమటిరెడ్డి వెంకట్ రెడ్డిలకు మహేష్ కుమార్ గౌడ్ ధన్యవాదాలు తెలిపారు.



# మూడు ప్రభుత్వ రంగ బీమా సంస్థల విలీనం

ప్రజా గొంతుక డెస్క్ ప్రభుత్వ రంగంలోని మూడు జనరల్ ఇన్సూరెన్స్ కంపెనీలను విలీనం చేయాలని గతంలో వచ్చిన ప్రతిపాదనలపై కేంద్ర ఆర్థిక మంత్రిత్వ శాఖ మళ్లీ దృష్టి పెట్టింది.ఓరియంటల్ ఇన్సూరెన్స్, నేషనల్ ఇన్సూరెన్స్, యునైటెడ్ ఇండియా ఇన్సూరెన్స్ కంపెనీలను ఒకే సంస్థగా విలీనం చేయడం గురించి పరిశీలిస్తున్నది. నిర్వహణ సామర్థ్యాన్ని, విస్తృతిని మెరుగుపరచడమే లక్ష్యంగా ఈ కసరత్తు జరుగుతున్నదని విశ్వసనీయ వర్గాలు చెప్తున్నాయి

# మనుషుల్లో దేవుడిని చూసిన సత్యసాయిబాబా

ప్రజా గొంతుక డెస్క్ భగవాన్ శ్రీ సత్యసాయి బాబా శతజయంతి సందర్భంగా అందరికీ సీఎం రేవంత్ రెడ్డి శుభాకాంక్షలు తెలియజేశారు. ఈ శతజయంతి వేడుకల్లో పాల్గొనడం ఒక గొప్ప గౌరవం... అరుదైన అవకాశంగా అభివర్ణించారు. శ్రీ సత్యబాబా మనుషుల్లో దేవుడిని చూశారు.. ప్రేమతో మనుషులను గెలిచాడు.తన సేవలతో దేవుడిగా పూజించబడుతున్నారు. ప్రేమతో ఏదైనా సాధించవచ్చని శ్రీ సత్యసాయిబాబా నిరూపించారు అని సీఎం రేవంత్ రెడ్డి కొనియాడారు. శ్రీ సత్యసాయిబాబా మన మధ్య లేకపోయినా వారి స్ఫూర్తి మనందరిలో ఉంది.. మీ అందరిలో కనిపిస్తోంది అని సీఎం రేవంత్ రెడ్డి అభివర్ణించారు.





# ప్రతీ గ్రామానికి వాటర్ ప్లాంట్

ప్రజా గొంతుక డెస్క్ తెల్ల రేషన్ కార్డు ఉన్న మహిళలందరికీ ఇందిరమ్మ చీరలు పంపిణీ చేస్తామని.. ఆడ బిడ్డలకు ఏ కష్టం రానివ్వమని మంత్రి పొన్నం ప్రభాకర్ అన్నారు.ప్రతి గ్రామంలో వాటర్ ప్లాంట్ ఏర్పాటు చేస్తం. త్వరలోనే ప్రతీ మండలానికి ఒక కాన్సర్ స్క్రీనింగ్ టెస్ట్ సెంటర్ రాబోతుంది. డాక్టర్లే వచ్చి మెడికల్టెస్టులు చేస్తారు. ప్రభుత్వానికి ఆశీర్వాదం ఇవ్వండి మరిన్ని మంచి కార్యక్రమాలతో ముందుకు పోతాం. అని మంత్రి పొన్నం హామీ ఇచ్చారు

# కేటీఆర్ అరెస్ట్ తప్పదు

ప్రజా గొంతుక డెస్క్ బీఆర్ఎస్ వర్కింగ్ ప్రెసిడెంట్ కేటీఆర్ అరెస్ట్ అవుతారని సంక్షేమ శాఖ మంత్రి అడ్లూరి లక్ష్మణ్ కుమార్ సంచలన వ్యాఖ్యలు చేశారుఅందుకే కేటీఆర్ హరీష్ రావు ప్రజల దృష్టి మరల్చేందుకు డైవర్షన్ పాలిటిక్స్ చేస్తున్నారని ఆయన తీవ్రంగా మండిపడ్డారు.బీఆర్ఎస్ నేతలు తమ స్వంత మీడియా సోషల్ మీడియా ద్వారా ఐదు లక్షల కోట్ల కుంభకోణం అని అబద్ధాలు రాస్తున్నారని మంత్రి ఆరోపించారు. నిజంగా కుంభకోణం ఉంటే నిజాలు బయట పెట్టాలని వారికి సవాల్ విసిరారు.



# తెలంగాణ మంత్రుల వాట్సప్ గ్రూపులు హ్యాక్



ప్రజా గొంతుక డెస్క్ తెలంగాణలో మరోసారి సైబర్ నేరగాళ్లు రెచ్చిపోయారు. ఏకంగా సీఎంవో వాట్సాప్ గ్రూప్? తో పాటు పలువురు రాష్ట్ర మంత్రులకు చెందిన వాట్సాప్ మీడియా గ్రూప్?లను హ్యాక్ చేశారు..గత రెండ్రోజులగా వాట్సాప్ గ్రూప్లు హ్యాక్ అవుతున్నాయని రిపోర్టులు వచ్చినట్లు అధికారులు చెబుతున్నారు. హ్యాకర్లు డేటాను దొంగిలించడం కోసం లేదా మీ అకౌంట్స్ను కంట్రోల్ చేసేందుకు ఏపీకే ఫైల్స్ పంపిస్తున్నారని అంటున్నారు. తెలియని ఏపీకే ఫైల్స్ను ఓపెన్ చేయొద్దని.. ఇన్స్టాల్ చేయొద్దని సూచిస్తున్నారు.

RNI:TGTEL/25/A1032
ప్రత్యక్ష
ప్రజా గొంతుక
తెలుగు దినపత్రిక
ఎడిటర్: గుండ రాజా
చీఫ్ ఎడిటర్: చింతల మధుకృష్ణ
సోమవారం24నవంబర్2025



## స్థానిక సంస్థల ఎన్నికలలో పోటీ చేసి విజయం సాధించేలా కృషి చేయాలని తల్లాడ మండల అధ్యక్షులు చల్లా నాగులు

ప్రజాగొంతుక న్యూస్ //సత్తుపల్లి ప్రతినిధి అద్దంకి నరసింహారావు ఈరోజు తల్లాడ మండల అధ్యక్షులు చల్లా నాగులు ఆధ్వర్యంలో జరగనున్న స్థానిక సంస్థల ఎన్నికలలో పోటీ చేసి విజయం సాధించే విధంగా జిల్లా పార్టీ ఆదేశాల మేరకు తల్లాడ లో ఎన్టీఆర్ నగర్లో సమావేశం జరిగింది ఈ కార్యక్రమంలో లో చల్లా నాగులు మాట్లాడుతూ గ్రామ పంచాయతీ ఎన్నికలో వర్డ్ మెంబెర్స్ దగ్గరనుండి సర్పంచ్ వరకు తల్లాడ మండలం లో అధిక సంఖ్యలో భారతీయ జనతా పార్టీ విజయం సాధిస్తుంది అని ఆ విధంగా ప్రతి కార్యకర్త మరియు ప్రతి నాయకుడు తమకు అప్పగించిన బాధ్యతలు నిర్వహించాలని అదేవిదం గా గెలుపే లక్ష్యంగా అన్ని గ్రామాలలో పోటీ చేయాలి అని తెలియజేసినారు ఈ కార్యక్రమం లో ఉపాధ్యక్షులు గొల్లమందల నరేష్ కార్యదర్శులు కృష్ణ కాంపల్లి వీరయ్య నియోజకవర్గ నాయకులు సంగీతం సాయి చందు మండల నాయకులు కటికి నరసింహారావు బిజెపి నాయకులు పాల్గొనడం జరిగింది



## గ్రామంలో ఘనంగా జరిగినప్రిన్సీ2వజన్మదిన వేడుకలు - చిన్నారిప్రిన్సీఆశీర్వదించిన మాజీ ఎంపీపీ దొడ్డ శ్రీనివాసరావు

ప్రజాగొంతుక న్యూస్ //సత్తుపల్లి ప్రతినిధి అద్దంకి నరసింహారావు తల్లాడ మండలం అన్నారుగూడెం గ్రామంలో బీసీ యువ నాయకులు కళ్లెం గోపాలరావు విజయలక్ష్మి దంపతుల కుమార్తె చిన్నారి శాన్విత ( ప్రిన్సీ ) 2 వ జన్మదిన వేడుకలు అన్నారుగూడెం గ్రామంలో వారి స్వగృహంలో ఘనంగా నిర్వహించారు. ఈ కార్యక్రమానికి తల్లాడ మాజీ ఎంపీపీ దొడ్డ శ్రీనివాసరావును కుటుంబ సభ్యులు ఆహ్వానించగా ఆయన కార్యక్రమంలో పాల్గొని చిన్నారిని అక్షింతలు వేసి దీవించారు నిండు నూరేళ్లు ఆయురారోగ్యాలతో ఉన్నతమైన విద్యనభ్యసించి ఉన్నత స్థితిలో జీవించాలని తల్లిదండ్రులకు, గ్రామానికి మంచి పేరు ప్రఖ్యాతలు తీసుకురావాలని ఈ సందర్భంగా ఆయన ఆకాంక్షించి ఆశీర్వదించారు. అనంతరం ఆయన మాట్లాడుతూ గోపాలరావు నాకు చిరకాల మిత్రుడని ఆయన చేసే ప్రతి కార్యక్రమానికి నన్ను ఆప్యాయంగా ఆహ్వానిస్తాడని ఆయనకు నాపై ఉన్న అభిమానాన్ని నేనె ప్పుడు మరచిపోలేనని ఈ సందర్భంగా ఆయన వ్యాఖ్యానించారుబి.



## చిన్నారి డార్విక్ రానా ను ఆశీర్వదించిన సత్తుపల్లి నియోజకవర్గ శాసనసభ్యులు శ్రీమతి మట్టా రాగమయి గారు, రాష్ట్ర కాంగ్రెస్ పార్టీ నాయకులు డాక్టర్ మట్టా దయానంద్ విజయకుమార్ గారు.

ప్రజాగొంతుక న్యూస్ //సత్తుపల్లి ప్రతినిధి అద్దంకి నరసింహారావు బేతపల్లి గంగారం గ్రామంలో వాసు గార్డెన్స్ లో ఘనంగా జరిగిన మొదటి జన్మదిన వేడుకలు.బిలిబేతుపల్లి గ్రామ సీనియర్ కాంగ్రెస్ పార్టీ నాయకులు దొడ్డ శ్రీను గారి మనవడు డార్విక్ రానా జన్మదిన వేడుకలను ఘనంగా నిర్వహించడం జరిగింది.ఈ కార్యక్రమానికి సత్తుపల్లి నియోజకవర్గ శాసనసభ్యులు శ్రీమతి మట్టా రాగమయి దయానంద్ గారు హాజరై చిన్నారి డార్విక్ రానాను అక్షింతలు వేసి దీవించి పుట్టినరోజు శుభాకాంక్షలు తెలియజేసి నిండు నూరేళ్లు ఆయురారోగ్యాలతో ఉండాలని ఆకాంక్షించారు.బిలిఈ కార్యక్రమంలో సత్తుపల్లి నియోజకవర్గ కాంగ్రెస్ పార్టీ శ్రేణులు అందరూ పాల్గొనడం జరిగింది.





## స్నేహపూర్వక క్రికెట్ మ్యాచ్ ను ప్రారంభించిన మంచిర్యాల జిల్లా డిసిసి అధ్యక్షులు పిన్నింటి రఘునాథ రెడ్డి

ప్రజా గొంతుక న్యూస్ ఉమ్మడి అదిలాబాద్ జిల్లా బ్యూరో మామిడాల రవీందర్ మంచిర్యాల జిల్లా రామకృష్ణాపూర్ పట్టణంలో ఆదివారం ఠాగూర్ స్టేడియంలో సింగరేణి కోల్ ఫీల్డ్ వెటరన్ క్రీడాకారుడు కబీర్ ఈ నెల పదవి విరమణ చేయుచున్న సందర్భాన్ని పురస్కరించుకొని సింగరేణి సీనియర్ క్రీడాకారుల స్నేహపూర్వక క్రికెట్ మ్యాచ్ ని ప్రారంభించడానికి ముఖ్య అతిథిగా విచ్చేసిన మంచిర్యాల జిల్లా నూతన డిసిసి అధ్యక్షులు పిన్నింటి రఘునాథ రెడ్డి క్రీడాకారులు ఈ సందర్భంగా ఘనంగా సన్మానించారు.ఈ కార్యక్రమం లో పట్టణ అధ్యక్షులు పల్లె రాజు, జిల్లా అధికార ప్రతినిధి ఒడ్నాల శ్రీనివాస్,నాయకులు గాన్ల సమ్మయ్య.నీలం శ్రీనివాస్ గౌడ్,మెట్ట సుధాకర్,గోపు రాజం,ఆకుల వెంకటస్వామి,బోనగిరి రవీందర్, కట్ల రమేష్,బొద్దుల ప్రేమ్ సాగర్, కుర్మ సురేందర్,వెంకట్ రెడ్డి,సిద్దు, రాంసాయి మరియు సింగరేణి క్రీడాకారులు, క్రికెట్ అభిమానులు పాల్గొన్నారు.

## ప్రజాగొంతుక న్యూస్ సిద్దిపేట జిల్లా



నవంబర్ 23 మహిళలకు ఇందిరమ్మ కానుకగా నాణ్యమైన చీరలు ఆడబిడ్డకు ఆత్మీయ కానుక.సిద్దిపేట జిల్లా స్టాఫ్ రిపోర్టర్ చల్మెడ నర్సింలు సిద్దిపేట జిల్లాఅక్బర్ పేట్ -భూంపల్లి మండలం పరిధిలో పలు గ్రామాలలో ఇందిరమ్మ చీరల పంపిణీ జరిగాయి. మండల పరిధిలో గల మోతే గ్రామంలో మహిళా సమాఖ్య భవనం వద్ద గ్రామంలో గల మహిళా సంఘ సభ్యురాలులకు బొట్టు పెట్టి చీరలు పంపిణి చేశారు. కార్యక్రమంలో గ్రామనికి చెందిన కాంగ్రెస్ నాయకులు నీల కనకరాజు, దుంపగడ్డ కుమార్, మడ్డి సత్యగౌడ్ మరియు మాజీ సర్పంచ్ కాలేరు శ్రీనివాస్, ఐకేపీ సీసీ బాలరాజు, పంచాయతీ సెక్రటరీ మమత, విఓఏ లు జంగం భూపాల్, చల్మెడ పావని, విఓ సంఘాల అధ్యక్షులు, కార్యదర్శులు బోరేం రజిత, మోటి తార, కుంటకొమ్ము శ్యామల, మరియు గ్రామనికి చెందిన లబ్ధిదారులు పాల్గొన్నారు.....

## ఈ చెన్నూర్ నియోజకవర్గం భీమారం మండలం లోని ధర్మారం గ్రామం లో ఇందిరమ్మ చీరల పంపిణి కార్యక్రమం





భీమారం మండల ప్రజా గొంతుక ప్రతినిధి చంద్రశేఖర్ నాంపల్లి : తెలంగాణలోని ఆడబిడ్డలకు ప్రభుత్వం తరఫున చీర సారె పెట్టి గౌరవించాలన్న ఆలోచనతో కోటి మంది మహిళలకు కోటి చీరల పంపిణీ కార్యక్రమం స్థానిక శాసన సభ్యులు, గౌరవ మంత్రి వర్యులు శ్రీ"గడ్డం వివేక్ వెంకటస్వామి మరియు పెద్దపల్లి ఎంపీ గా"శ్రీ గడ్డం వంశీ కృష్ణ గార్ల ఆదేశాల మేరకు భీమారం మండలం ధర్మారం గ్రామం లో చేపట్టాము ముఖ్యమంత్రి శ్రీ ఎ. రేవంత్ రెడ్డి గారు 2034 నాటికి రాష్ట్రంలో కోటి మంది మహిళలను కోటీశ్వరులను చేయాలన్న సంకల్పంతో ప్రజా ప్రభుత్వం ముందుకు సాగుతున్న నేపథ్యంలో ఈరోజు ధర్మారం గ్రామం లో మహిళలకు చీరల పంపిణీ కార్యక్రమం చేపట్టడం జరిగింది. ఇట్టి కార్యక్రమంలో భీమారం మండల టీపీసీసీ సోషల్ మీడియా కో ఆర్డినేటర్ దాసరి సంపత్ గారు, మాజీ సర్పంచ్ చెడంకా తిరుపతి, కాంగ్రెస్ పార్టీ గ్రామ అధ్యక్షులు దాసరి మంత్తయ్య, దాసరి నరేందర్, వి ఓ ఏ పోటు వనజ గారు,స్వయం సహాయక గ్రూప్ సభ్యులు శంకరమ్మ, అంగన్వాడీ టీచర్ చల్లూరి చంద్రకళ, ప్రజలు తదితరులు పాల్గొన్నారు......

## ఇందిరమ్మ చీరల పంపిణీ కార్యక్రమం లో పాల్గున్న మధిర మార్కెట్ కమిటీ డైరక్టర్ అద్దంకి రవికుమార్





ప్రజా గొంతుక న్యూస్ //మధిర ప్రతినిధి ఇరుగు పుల్లారావు తెలంగాణ రాష్ట్ర ప్రజా ప్రభుత్వం రాష్ట్ర గౌరవ ముఖ్యమంత్రివర్యులు ఎనమల రేవంత్ రెడ్డి తెలంగాణ రాష్ట్ర ఉప ముఖ్యమంత్రివర్యులు గౌరవ మల్లు భట్టి విక్రమార్క ఆదేశానుసారం ప్రతిష్టాత్మకంగా తెలంగాణలో చేపట్టిన ఆడపడుచులకు ఇందిరమ్మ చీరలు పంపిణీ కార్యక్రమాన్ని మధిర మండలం తొండల గోపురం గ్రామపంచాయతీలో సి సి మురళి ఆధ్వర్యంలో చేపట్టిన కార్యక్రమంలో మధిర మార్కెట్ కమిటీ డైరెక్టర్ అద్దంకి రవికుమార్ పాల్గొని ఆడపడుచులకు చీరల పంపిణీ చేయడం జరిగిందిఈ సందర్భంగా అద్దంకి రవికుమార్ మాట్లాడుతూ మల్లు భట్టి విక్రమార్క మహిళా సాధికారత కోసం పరితపిస్తూ మహిళలు గౌరవంగా ఉండాలని కోరుకుంటున్నారని ఆ ఆలోచనలో భాగంగా ఈరోజు ఇందిరమ్మ చీరలు పంపిణీ కార్యక్రమాన్ని చేపట్టామనితెలిపారు ఈ కార్యక్రమంలో వివో వాసిరెడ్డి సుజాత ఎల్ ఉష చేబ్రోలు కృష్ణ వాసిరెడ్డి రవికుమార్ వాసిరెడ్డి వెంకటరావు నరెడ్ల వెంకట రెడ్డి షేక్ ఖన్నం సాహెబ్ కాశి బోయిన శేషు కుమార్ వేల్పుల సత్యం సూర్యదేవర వెంకటేశ్వరరావు బొబ్బిళ్ళ వీర వెంకయ్య కాశి బోయిన నరసింహారావు వేల్పుల సాంబయ్య కాశి బోయిన రామకృష్ణ తదితరులు పాల్గొన్నారు.

## నల్ల శ్యామ్ ఆధ్వర్యంలో అంబేద్కర్ నామ స్మరణం





జగిత్యాల జిల్లా నవంబర్ 23 ప్రజా గొంతుక న్యూస్జగిత్యాల జిల్లా కేంద్రంలో ఆదివారం ప్రబుద్ధ భారత్ ఇంటర్నేషనల్, హైదరాబాద్ కార్యవర్గసభ్యుడు, డిక్కి జిల్లా కోఆర్డినేటర్ నల్ల శ్యామ్ ఆధ్వర్యంలో డా. బాబా సాహెబ్ అంబేద్కర్ విగ్రహానికి చదల సత్యనారాయణ, అధ్యక్షులు జగిత్యాల జిల్లా మున్నూరు కాపు సంఘం పూల మాలతో నివాళ్లు అర్పించి సేవలను స్మరించారు. అంబేద్కర్ దేశానికి అందించిన అమూల్యమైన సేవలు, సమానత్వం, న్యాయం సామాజిక సంస్కరణలో వారి ఆలోచనలు, ఆశయాలను, ఆదర్శల ద్వారా భవిష్యత్ తరాలు స్ఫూర్తి పొందటంతో పాటు స్మరించుకోవాలని కార్యక్రమం ప్రతి ఆదివారం నిర్వహిస్తున్నామని నల్ల శ్యామ్ తెలిపారు. బహుజనులు ముఖ్యంగా ఎస్సీ ఎస్టీ వర్గాలు మూతికి కుండా, నడుముకు తాటాకు కట్టుకుని దుర్భర జీవితం గడిపిన నేపథ్యంలో అంబేద్కర్ ఎన్నో అవమానలు ఎదురైనా ఉన్నత చదువులు చదివి విద్యా అనే ఆయుధం ద్వారా భారత దేశ రాజ్యాంగం రచన బాధ్యతలు మోసి పిడిత వర్గాల బలం, బలగం అయ్యారని కొనియాడారు. జగిత్యాల పట్టణంలో ఇళ్ళ కిరాయి ఇచ్చే సందర్భంగా కులం ఎంక్వయిరీ చేసి ఇవ్వడం ఆందోళన కలిగించే అంశమని అభిప్రాయపడ్డారు. అంబేద్కర్ అంటరానితనం అనుభవించి అందరి కోసం అలోచించి ఆనాటి కాలంలో కేవలం తన వర్గం కోసం కాకుండా బడుగు బలహీన వర్గాల స్వేచ్ఛ, హక్కులు ప్రసాదించారు. ఆ విషయం బహుజనులు మరువద్దని గుర్తు చేశారు.ఈ సందర్బంగా ముఖ్య అతిథి చదల సత్యనారాయణ మాట్లాడుతూ.ప్రపంచ మేధావి అంబేద్కర్ స్మరించుకోవడం గొప్ప విషయం అన్నారు. ఆనాటి కాలంలో మహనీయుడు ఎన్నో అవమానాలకు గురై గొప్ప గొప్ప చదువులు చదివి భారత రాజ్యాంగం రచించారని అన్నారు. బిసి రిజర్వేషన్స్ కల్పించి రాజ్యాంగబద్ధ పదవుల్లో ఉంటున్నారని తెలిపారు. ప్రకృతికి విలువ ఇచ్చి పక్షికి, చెట్టుకు, ప్రకృతి వనరులకు హక్కులు కల్పించారని గుర్తు చేశారు. ఈ సందర్భంగా కార్యక్రమం నిర్వాహకులు నల్ల శ్యామ్ అభినందనలు తెలిపారు. ఈ కార్యక్రమంలో మున్నూరు కాపు సంఘం జగిత్యాల జిల్లా ప్రధాన కార్యదర్శి అమిరిశెట్టి లక్ష్మినారాయణ జిల్లా ఉపాధ్యక్షులు ఉప్పల రాజేష్ ఖ్యాస జైపాల్ బోనగిరి మల్లారెడ్డి రోడ్డ రాములు కంటే అంజయ్య తెలంగాణ శక్తి ఎడిటర్ అనంతల కాంతారావు మట్టి పూలే ఎడిటర్ తక్కల్ల దేవయ్య, ఉమామహేశ్వర్, న్యాయవాది ఎస్సీ ఎస్టీ జిల్లా ఎంప్లాయిస్ అధ్యక్షులు శ్రీనివాస్ ధూమాల గంగాధర్ పల్లె రవి దాసర్ల కమలాకర్ దాసరి లచ్చయ్య ప్రవీణ్ లక్కం సురేష్ తిరుపతి చెట్పల్లి రాజనర్సి ముద్దుగాం రాజేందర్ సురేందర్ తదితరులు పాల్గొన్నారు



## వెంకటాపురం గ్రామంలో ఇందిరమ్మ చీరల పంపిణీ కార్యక్రమం

ప్రజా గొంతుక న్యూస్// మధిర ప్రతినిధి ఇరుగు పుల్లారావు తెలంగాణ ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి మరియు. తెలంగాణ ఉపముఖ్యమంత్రి బట్టి విక్రమార్క అదేనుసారం తెలంగాణ ప్రభుత్వం మహిళల కోసం ప్రతిష్టాత్మకంగా చేపట్టిన ఇందిరమ్మ చీరలు పంపిణీ కార్యక్రమం వెంకటాపురం గ్రామ కాంగ్రెస్ కమిటీ ఆధ్వర్యంలో చేయడం జరిగింది, ఈ కార్యక్రమంలో వెంకటాపురం గ్రామ కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు బొగ్గుల శ్రీనివాస్ రెడ్డి రాజుపాలెం సొసైటీ అధ్యక్షులు వెన్నపూస కృష్ణారెడ్డి మరియు కాంగ్రెస్, కాంగ్రెస్ సీనియర్ నాయకులు మరియు రాజుపాలెం సొసైటీ మాజీ అధ్యక్షులు బొగ్గుల గోవర్ధన్ రెడ్డి మరియు మండల కాంగ్రెస్ నాయకులు, మండల కెమిస్ట్రీ మరియు డ్రగ్గిస్ట్ అధ్యక్షులు కర్నాటి సుధాకర్ రెడ్డి రామ దేవ గ్రామ దీపిక వెన్నపూస లక్ష్మి,వెంకటాపురం వి ఓ అధ్యక్షురాలు చెరుకుమల్లి నిర్మల షేక్ భాగ్యమ్మ జంగా శివలక్ష్మి మరియు, మేకల రమేష్ కుంపటి రమేష్ కుంపటి శ్రీనివాసరావు కాటూరి మరిదాసు తదితరులు ఈ యొక్క, కార్యక్రమంలో పాల్గొనడం జరిగింది.

RNI:TGTEL/25/A1032
ప్రత్యక్ష
ప్రజా గొంతుక
తెలుగు దినపత్రిక
ఎడిటర్: గుండ రాజా చీఫ్ ఎడిటర్: చింతల మధుకృష్ణ

# 'వడియరాజు' కందులపురం తమ్మిశెట్టి వెంకటస్వామి రాజు సేవ భావం





జగిత్యాల జిల్లా నవంబర్ 23 ప్రజా గొంతుక న్యూస్కందులపురం జమీందారు తమ్మిశెట్టి వెంకటస్వామి రాజు 23-11-1906లో తల్లిదండ్రులైన తమ్మిశెట్టి వెంకటప్పయ్య తల్లి లక్ష్మీదేవమ్మా దంపతులకు జన్మించారు.ఈయన వడియరాజుల ఆరాధ్య దైవం, వడియరాజ క్షత్రియ సంఘం 1942లో స్థాపకుడిగా పేరుపొందారు.శ్రామికులకు వైద్యుడైన జమీందారుశ్రీదేవి మూలిక ఫార్మసీ ద్వారా పనుల్లో గాయపడిన కార్మికులకు స్వయంగా వైద్యం చేసి మరీ సేవ చేశారు.మహిళా గౌరవ పరిరక్షకుడిగా ఆ కాలంలో ఉన్న కట్టు,బొట్టు, వేషధారణలో మార్పులు చేసిస్త్రీ శక్తి,స్త్రీ గౌరవం అనే విలువను సమాజంలో నిలబెట్టారు.వడియరాజుల వరుసలు, గోత్రాలు బలపరచిన మహనీయుడుగోత్రాలు,వరుసలు ఆధారంగాసక్రమమైన వివాహ వ్యవస్థను బలపర్చి కుల ఐక్యతను పెంచారు. 'ఐకమత్యమే మహా బలం' అని చెబుతూ వడియరాజుల మధ్య అపార ఐక్యాన్ని నెలకొల్పారు.భూములను పేదలకు దానం చేసిన ఉదారుడుతన భూములు సంతానానికి కాకుండావడియరాజులలోని నిరుపేదలకు దానం చేశారు.1942లో వడియరాజ క్షత్రియ సంఘ స్థాపకుడు చేసి,జీవితాన్ని అప్పగించి కుల అభివృద్ధికి అంకితం చేశారు.చెప్పులు లేని రోజుల్లో తిరిగిన నాయకుడుచెప్పులు లేకపోయినా గ్రామాలు తిరిగిజాతి అభ్యుదయానికి కృషి చేశారు.పేదలకు అన్నదాన సేవలు చేస్తూ తమ ఇంటి వద్ద పేదలకు నిత్యం అన్నదానం నిర్వహించారు.పరిశోధకుడు, చరిత్రకారుడువడియరాజుల చరిత్రను వారి మూలాలను పరిశోధించివంశ చరిత్రను సంరక్షించిన వాడు.పెళ్లిళ్లకు బంగారు తాళిబొట్టు దాతగా అనేక పేద కుటుంబాల పెళ్లిళ్లకుబంగారు తాళిబొట్టు దానం చేశారు.తుది శ్వాస వరకు సమాజ సేవ చేసి జీవితం మొత్తం వడియరాజుల అభివృద్ధికే అంకితమై గడిపారు.'వడియరాజ క్షత్రియ మాతకు జై' నినాద సృష్టికర్త"స్త్రీకి గౌరవం లేని కాలంలోనేవడియరాజ క్షత్రియ మాతకు జై!" అనే నినాదంతో ప్రజలను ఉత్తేజపరిచారు.రేడియో కూడా విస్తరించని రోజుల్లో చైతన్య యాత్రలు చేసి రాష్ట్ర నలుమూలలకు తిరిగిసామాజిక అవగాహన, చైతన్యం కల్పించారు.ఏనుగుపై ఊరేగిన ధైర్యవంతుడు బ్రిటిష్ వ్యతిరేక యోధుడుతిరుమలలో ఏనుగుపై ఊరేగే హక్కుకేవలం శ్రీ వెంకటేశ్వరస్వామికి మాత్రమే ఉన్న రోజులలోగజరాజుపై ఊరేగిన గజపతిరాజు తమ్మిశెట్టి వెంకటస్వామి రాజు బ్రిటిష్ పాలనలోనే ఏనుగుపై భారత జాతీయ జెండా ఎగురవేసిన స్వాతంత్య సమర వీరుడు.'గద్వాల్ మహారాణి' మైసూరు వడియర్ సత్కారం పొందిన నాయకుడుబ్రిటిష్ అధికారిని చెట్టుకు కట్టించిన సంఘటన తరువాతగద్వాల్ మహారాణి సన్మానించారు.తరువాత మైసూరు పాలస్ చల్లా రోసిరాజ వడియర్ ప్రత్యేక ఆహ్వానం అందించారు.ముంగర మల్లిఖార్జునరాజును కవిసార్వభౌమునిగా చేసిన గురువువడియరాజుల శ్రీనాథునికి అవమానం చేసిన వంశంలో పుట్టినా,తానే ముంగర మల్లిఖార్జునరాజును కవిసార్వభౌముడిగా తీర్చిదిద్దిన మహాగురు.స్వాతంత్ర్య పోరాట సభ నాయకుల సమన్వయకర్తగిరిపురంలో పెద్ద సభ ఏర్పాటు చేసిఅనేక జమీందారులు,పండితులు,వడియరాజ నాయకులను ఆహ్వానించిస్వాతంత్ర్య సంగ్రామానికి ప్రజలను ఉత్తేజపరిచారు.ఆ సమావేశానికి హాజరైన ప్రముఖ 48 మంది జాబితా చరిత్రలో నిలిచిపోయినది.'వడియరాజుల ఆత్మగౌరవాన్ని' తిరిగి నిలబెట్టి, భూములు దానం చేసి,బ్రిటిష్ పాలనలోనే ఏనుగుపై జాతీయ జెండా ఎగురవేసిన మహాయోధుడు కందులపురం తమ్మిశెట్టి వెంకటస్వామి రాజు.ఈయన వడియరాజుల మూల పురుషుడిగా ప్రఖ్యాత చెందాడు-డా.ఓర్సు రాయలింగు



# జ్ఞాన యోధుడు ఆర్ఎస్ ప్రవీణ్ కుమార్ జన్మదిన వేడుకలు

జగిత్యాల జిల్లా నవంబర్ 23 ప్రజా గొంతుక న్యూస్ జగిత్యాల జిల్లా భీమారం మండలం వెంకట్రావు పేట గ్రామంలో తన జీవితమంతా పేద పిల్లల అభ్యున్నతికి బడుగు బలహీన వర్గాల బాగు కోసం శ్రమిస్తున్న అభినవ అంబేద్కర్ సుప్రీమ్ తెలంగాణ రాష్ట్ర మాజీ అడిషనల్ డీజీపీ డాక్టర్ ఆర్.ఎస్. ప్రవీణ్ కుమార్ సార్ జన్మదినం వేడుకలను కేక్ కటింగ్ ఘనంగా కార్యక్రమం నిర్వహించడం జరిగింది ఈ కార్యక్రమం లో అంబేద్కర్ సంఘం జిల్లా కన్వీనర్ బంగారు దీపక్. మాట్లాడుతూ తెలంగాణ రాష్ట్ర అడిషనల్ డిజిపి ఆర్ఎస్ ప్రవీణ్ కుమార్ విధి నిర్వహణలో పేద మధ్యతరగతి పిల్లలకు అండగా నిలుస్తూ విలువలతో కూడిన అక్షర జ్ఞానాన్ని అందించారని ఎన్నో ఏళ్లుగా ఎవ్వరు చేయలేని గురుకుల విద్య వ్యవస్థను పటిష్టం చేసి పేద పిల్లల అభ్యున్నతకు బంగారు బాట వేసిన ఆర్ ఎస్ ప్రవీణ్ కుమార్ సార్ జన్మదినం సందర్భంగా మా వెంకట్రావుపేట గ్రామంలో ఘనంగా జరుపుకోవడం చాలా ఆనందంగా ఉందని అంబేద్కర్ సంఘం జిల్లా కన్వీనర్ బంగారు దీపక్ అన్నారు కార్యక్రమంలో టిఆర్ఎస్ గ్రామ శాఖ ప్రధాన కార్యదర్శి. కట్ట శేఖర్. మల్లారెడ్డి గుడిసెల రాజు . ముదిగొండ మహేష్ కానుగంటి రాజన్న.కర్రి లక్ష్మణ్.వెంకటేష్ సుధవేణి.చిన్నగంగరం. పిడుగు రాజిరెడ్డి. దేవుడు మల్లయ్య ఉదయ్ మరియు తదితరులు పాల్గొన్నారు

# ధూంధాం శేఖర్ ను చంటి శ్రీనివాస్ ఆధ్వర్యంలో ఘన సన్మానం





మేడిపల్లి మండలం ప్రజా గొంతుక ప్రతినిధి మేడ్చల్ జిల్లా బోడుప్పల్ మున్సిపల్ కార్పొరేషన్ కు చెందిన అనంతుల చంద్రశేఖర్ తెలంగాణ ఉద్యమకారుడుగా, సామాజిక ఉద్యమకారుడుగా, ప్రజా గాయకుడిగా, ధూమ్ ధామ్ శేఖర్ గా తెలంగాణ రాష్ట్రవ్యాప్తంగా అనేక ప్రోగ్రాంలో పాల్గొని ప్రజలను చైతన్యం చేసిన అనంతుల చంద్రశేఖర్ ను తెలంగాణ రాష్ట్ర బీసీ వైస్ చైర్మన్ గా నియమించడం పాఠకులకు విధితమే .విషయం తెలుసుకున్న బోడుప్పల్ అంబేద్కర్ యువజన సంఘం చంటి శ్రీనివాస్ ఆధ్వర్యంలో ధూమ్ ధాం శేఖర్ ను ఘనంగా శాలువాతో సన్మానించి అభినందనలు తెలియజేయడం జరిగినది. అనంతరం ధూంధాం శేఖర్ గా గుర్తింపు పొందిన శేఖర్ మాట్లాడుతూ గత 35 సంవత్సరాలుగా ఎస్సీ, ఎస్టీ ,బీసీ, మైనార్టీల సమస్యలని పోరాటం చేస్తూ రాజ్యాంగబద్ధంగా వారు దక్కవలసిన పదవులగురించి గానీ ,వారికి జరిగిన అన్యాయాల గురించి గానీ నిరంతరం ఉద్యమం చేస్తూనే ఉన్నాను.అలాగే బీసీలకు రాజ్యాంగ బద్ధంగా దక్కవలసిన పదవుల కోసం 42 శాతం రిజర్వేషన్లు ఏర్పాటు చేయాలని కోరుతూ పలు సందర్భంలో అనేక కార్యక్రమాలు నిర్వహించడం జరిగినది.ఇంకా ఈ కార్యక్రమంలో అంబేద్కర్ యువజన సంఘం అధ్యక్షులు రాపోలు ఉపేందర్, ప్రధాన కార్యదర్శి చంటి శ్రీనివాస్, ఉపాధ్యక్షులు చిన్నంగం సంతోష్ ,తదితరులు పాల్గొన్నారు .వారితోపాటు సింగిరెడ్డి కృష్ణారెడ్డి బోదాస్ తులసి దాస్ మల్లేష్ ముదిరాజ్, ఇస్మాయిల్ ,అఫ్జల్ వెంకటేష్ ,సతీష్ రెడ్డి ,వెంకట్ రెడ్డితదితరులు కలిసి శు భాకాంక్షలు తెలియజేసిన వారిలో ఉన్నారు



# మాగి ముఖేష్‌కు ఘన సన్మానం...

స్వేరోస్ ఆధ్వర్యంలో నాగులవంచ జూనియర్ కళాశాల అధ్యాపకుల సత్కారం...సేవా భావంతో ముందుకు సాగుతున్న మాగి ఫౌండేషన్ వ్యవస్థాపకుడు మాగి ముఖేష్... సమాజ సేవకు గుర్తింపుగా ప్రత్యేక కార్యక్రమం...నవంబర్ 23...మధిర స్వేరోస్ ఆధ్వర్యంలో నాగులవంచ జూనియర్ కళాశాల అధ్యాపకులు.మాగి ఫౌండేషన్ వ్యవస్థాపకులు మాగి ముఖేష్‌కు ఘన సన్మానం చేశారు. సమాజ సేవ పట్ల అంకితభావంతో ముందుకు సాగుతూ పేద విద్యార్థుల విద్యాభివృద్ధి, అత్యవసర పరిస్థితుల్లో ప్రజలకు అండగా నిలుస్తూ అనేక కార్యక్రమాలు చేపడుతున్నందుకు గుర్తింపుగా ఈ సత్కారం నిర్వహించారు. ఈ సందర్భంగా అధ్యాపకులు మాట్లాడుతూ,మాగి ముఖేష్ సేవా కార్యక్రమాలు యువతకు ఆదర్శంగా నిలుస్తున్నాయని, ఆయన సహకారంతో అనేక కుటుంబాలు వెలుగు చూశాయని పేర్కొన్నారు. మధిర నియోజకవర్గం స్వేరోస్ అధ్యక్షులు శాంపొంగు శ్యామ్ సుందర్ ప్రతినిధులు మాగి ముఖేష్‌ను అభినందిస్తూ, ఇలాంటి సేవా కార్యక్రమాలు మరింత విస్తరించాలని ఆశాభావం వ్యక్తం చేశారు. కార్యక్రమంలో కళాశాల సిబ్బంది, స్వేరోస్ సభ్యులు, స్థానిక ప్రముఖులు పాల్గొన్నారు.

# గొల్లపల్లి మండలంలో డాక్టర్ బి.ఆర్ అంబేద్కర్ స్మరణం



జగిత్యాల జిల్లా నవంబర్ 23 ప్రజా గొంతుక న్యూస్ జగిత్యాల జిల్లా గొల్లపెల్లి మండల కేంద్రం లోప్రతి ఆదివారం ఆవుల సత్యం ఆధ్వర్యంలో అంబేద్కర్ స్మరణం కార్యక్రమం నిర్వహిస్తున్నారు ఈ కార్యక్రమంనికి ముఖ్య అతిథిగా మాజీ మార్కెట్ కమిటీ చైర్మన్ కాంపల్లి హనుమద్లు గొల్లపెల్లి మండలంలోని డాక్టర్ బి.ఆర్ అంబేద్కర్ విగ్రహానికి పూల మాల,వేసి నివాళ్లు అర్పించరు. అంబేద్కర్ కీర్తిని ప్రతి భారత పౌరుడు స్మరించుకోవాలని మండల కేంద్రంలోని ప్రతి ఆదివారం జరిగె అంబేద్కర్ స్మరణం ఒక గొప్పవరం అని కొనియాడారు ఈ కార్యక్రమంలో భారత రాజ్యాంగ పీఠికను చౌటపల్లి తిరుపతి,సబ్యులు అందరి చేత చదివి వినిపించారు.వారు మాట్లాడుతూ భారత రాజ్యాంగం లో పొందుపరిచిన హక్కులను ఎంతో కొంత పొందుతున్నామంటే దానికి కారణం బాబా సాహెబ్ అంబేద్కర్ బడుగు బలహీన వర్గాలకు బహుజనల కోసం పోరాడి పొందుపరచడం వలనే ఈరోజు మనం ఈ స్థాయిలో ఉన్నాం విద్యలో ఉద్యోగంలో రాజకీయంగా మన బహుజనులందరు ఎదగడానికి మనకు భారత రాజ్యాంగమే మన ధైర్యం ప్రతి ఆదివారం అంబేద్కర్ స్మరణ కార్యక్రమానికి ఇంకా యువత ముందుకు వచ్చి అంబేద్కర్ మనందరి వాడు అని చాటి చెప్పాలి అని తెలిపారు ఈ కార్యక్రమం మన మండల కేంద్రం రాష్ట్ర స్థాయి వరకు తీసుకువెళ్లాలి మన బహుజన బిడ్డలు యువత ముందుండాలి కొనియాడారు ఈ కార్యక్రమంలో మండల కేంద్రంలోని అంబేద్కర్ వాదులు ఆవుల సత్యం కి అభినందనలు తెలిపారు.హాజరైన బహుజనులందరికి శుభాకాంక్షలు తెలియజేశారు. ఈ కార్యక్రమలో కచ్చు కొమురయ్య, అంబేద్కర్ సంఘం అధ్యక్షులు చెవులమద్ది సంతోష్,రజక సంఘం అధ్యక్షులు కలకోట సత్యం,అంబేద్కర్ పట్టణ అధ్యక్షులు గంగాధర మధుసూదన్, భోజనపు శ్రీనివాస్,వేల్పుల రాజేష్, ఎరవేణి కన్ను,గడ్డం గంగాధర్ వీర స్వామి, రమేష్, రాజలింగు,నర్సయ్య,అంబేద్కర్ వాదులు తదితరులు పాల్గొన్నారు.



# వంగవీడు గ్రామంలో ఇందిరమ్మ చీరల పంపిణీ

ప్రజా గొంతుక న్యూస్ //మధిర ప్రతినిధి ఇరుగు పుల్లారావు తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం ప్రతిష్టాత్మకంగా చేపట్టిన ఇందిరా మహిళా శక్తి చీరల పంపిణీ కార్యక్రమంలో భాగంగా మధిర మండలం పరిధిలోగల వంగవీడు గ్రామంలోని మహిళా స్వయం సహాయక బృందాలలోని సభ్యులకు చీరలు పంపిణీ కార్యక్రమం నిర్వహించడం జరిగింది. ఈ కార్యక్రమానికి ముఖ్యఅతిథిగా మధిర వ్యవసాయ మార్కెట్ కమిటీ వైస్ చైర్మన్ అయిలూరి సత్యనారాయణ రెడ్డి పాల్గొని మాట్లాడుతూ గ్రామ మహిళలు గ్రామ అభివృద్ధిలో పాలుపంచుకుంటూ వారి యొక్క బాధ్యతను నిర్వహించడం చాలా గర్వకారణం వారిని దృష్టిలో పెట్టుకొని మన ప్రజా ప్రభుత్వం వారిని గౌరవించే విధంగా ఈరోజు చీరల పంపిణీ కార్యక్రమం నిర్వహించటం జరుగుతుంది. అని అన్నారు.ఈ కార్యక్రమంలో మాజీ ఎంపీటీసీ అయిలూరి జనార్దన్ రెడ్డి మాజీ సర్పంచ్ బండి వెంకటేశ్వర్లు బొగ్గుల వీరారెడ్డి ఓబుల లక్ష్మారెడ్డి దర్శి పాపారావు ధరావత్ రాము తదితరులు ఈ కార్యక్రమంలో పాల్గొన్నారు.



# మాగి ముఖేష్‌కు ఘన సన్మానం...

ప్రజా గొంతుక న్యూస్ బోనకల్ // ప్రతినిధి అంతోటి రవి ప్రసాద్ స్వేరోస్ ఆధ్వర్యంలో నాగులవంచ జూనియర్ కళాశాల అధ్యాపకుల సత్కారం..సేవా భావంతో ముందుకు సాగుతున్న మాగి ఫౌండేషన్ వ్యవస్థాపకుడు మాగి ముఖేష్... సమాజ సేవకు గుర్తింపుగా ప్రత్యేక కార్యక్రమం...నవంబర్ 23...మధిర స్వేరోస్ ధ్వర్యంలో నాగులవంచ జూనియర్ కళాశాల అధ్యాపకులు.మాగి ఫౌండేషన్ వ్యవస్థాపకులు మాగి ముఖేష్‌కు ఘన సన్మానం చేశారు. సమాజ సేవ పట్ల అంకితభావంతో ముందుకు సాగుతూ పేద విద్యార్థుల విద్యాభివృద్ధి, అత్యవసర పరిస్థితుల్లో ప్రజలకు అండగా నిలుస్తూ అనేక కార్యక్రమాలు చేపడుతున్నందుకు గుర్తింపుగా ఈ సత్కారం నిర్వహించారు. ఈ సందర్భంగా అధ్యాపకులు మాట్లాడుతూ,మాగి ముఖేష్ సేవా కార్యక్రమాలు యువతకు ఆదర్శంగా నిలుస్తున్నాయని, ఆయన సహకారంతో అనేక కుటుంబాలు వెలుగు చూశాయని పేర్కొన్నారు. మధిర నియోజకవర్గం స్వేరోస్ అధ్యక్షులు శాంపొంగు శ్యామ్ సుందర్ ప్రతినిధులు మాగి ముఖేష్‌ను అభినందిస్తూ, ఇలాంటి సేవా కార్యక్రమాలు మరింత విస్తరించాలని ఆశాభావం వ్యక్తం చేశారు. కార్యక్రమంలో కళాశాల సిబ్బంది, స్వేరోస్ సభ్యులు, స్థానిక ప్రముఖులు పాల్గొన్నారు.



# భారత రాజ్యాంగ పుస్తక బహూకరణ పోస్టర్ఆవిష్కరణ

జగిత్యాల జిల్లా నవంబర్ 23 ప్రజా గొంతుక న్యూస్ డాక్టర్ బి.ఆర్ అంబేద్కర్ యూత్ క్లబ్ నామాపూర్ సభ్యులు నిర్వహించే 100 రాజ్యాంగ పుస్తకాల బహుకరణ కార్యక్రమంలో భాగంగా గొల్లపెల్లి మండల కేంద్రం లో అంబేద్కర్ రామడుగు నారాయణ సీనియర్ డివిజనల్ మేనేజర్ రిటైర్ విగ్రహానికి పూలమాల వేసి నివాళులర్పించారు. అనంతరం నవంబర్ 26న నామ పూర్ లో జరుగు భారత రాజ్యాంగ పుస్తక పోస్టర్ను ఆవిష్కరించారు ఈ కార్యక్రమంలో రామడుగు నారాయణ(రిటైర్డ్ సీనియర్ డివిజనల్ మేనేజర్ ) ఎలగందుల అంజయ్య, ఎలగందుల శ్రీనివాస్ (ధర్మపురి నియోజకవర్గం పాస్టర్స్ అసోసియేషన్ అధ్యక్షుడు), ఆసం పెల్లి రమేష్ మంద వేణు గోపాల్(ఆర్గనైజింగ్ సెక్రెటరీ) దీకొండ రాకేష్ (మీడియా కన్వీనర్) కాంపెల్లి హనుమద్లు, ఆవుల సత్యం, కలకోట సత్యం, భోజనపు శ్రీనివాస్ చెవులమద్ది సంతోష్, గంగాధర మధుసూదన్, తెరవేణి కన్ను,తూర్పాటి రవి, మరియు తదితరులు పాల్గొన్నారు

RNI:TGTEL/25/A1032
ప్రత్యక్ష
ప్రజా గొంతుక
తెలుగు దినపత్రిక
ఎడిటర్: గుండ రాజు
చీఫ్ ఎడిటర్: చింతల మధుకృష్ణ
సోమవారం24నవంబర్2025



## క్రమశిక్షణకు మారుపేరు ఎన్సిసి

ప్రజాగొంతుక( పాపన్నపేట నవంబర్ 23 ) యువతలో క్రమశిక్షణ, దేశభక్తి పెంపొందించడంలో ఎన్సిసి ప్రముఖ పాత్ర పోషిస్తుందని పాపన్నపేట ఎన్సిసి అధికారి శ్రవణ్ కుమార్ వెల్లడించారు, ఆదివారం మండల కేంద్రమైన పాపన్నపేట ఉన్నత పాఠశాల ప్రాంగణంలో ఎన్సీసీ దినోత్సవం నిర్వహించారు. ఈ సందర్భంగా ఎన్సిసి క్యాడేట్లతో మార్చ్ ఫాస్ట్, తో పాటు ప్రతిజ్ఞ చేయించారు. ఇందులో భాగంగా ఆయన మాట్లాడుతూ 20 లక్షల మంది క్యాండెట్లతో ఎన్సిసి ప్రపంచంలోనే అతిపెద్ద యూనిఫామ్ సమస్త గా ఎదిగిందని వెల్లడించారు, 1948లో అప్పటి ప్రధాని పండిట్ జవహర్లాల్ నెహ్రూ ఢిల్లీలో ఎన్సిసి యూనిట్ ప్రారంభించి, ఈ సమావేశానికి అధ్యక్షత వహించినందున ప్రతి నవంబర్ నెల చివరి ఆదివారం ఎన్సిసి డే జరుపుకుంటున్నట్లు ఆయన వివరించారు.

## పుట్టినరోజు సందర్బంగా వృద్ధశ్రమం లో పాలు, పండ్లు, బ్రేడ్డు పంపిణి చేసిన మాజీ ఎంపీపీ ముత్తినేని సుజాత



భద్రాద్రి కొత్తగూడెం జిల్లా అశ్వాపురం మండలం ప్రజా గొంతుకు న్యూస్ నవంబర్/23న అనంతపురం జిల్లా పుట్టపర్తి సాయిబాబా 100వ పుట్టినరోజు సందర్భంగా మనవియా వృద్ధశ్రమం లో మరియు ఆరిష్మా రోష్ని వృద్ధశ్రమం లో కేక్ కట్ చేసి వృద్దులకు తినిపించి అనంతరం ఆశ్రమం లో ఉన్న వారందరికీ పండ్లు, పాలు, బ్రేడ్ అందజేశారు ఈ సందర్భంగా మాజీ ఎంపీపీ ముత్తినేని సుజాత సాయిబాబా పేదలకు చేసిన విశిష్ట సేవలను గుర్తుచేశారు ఈ కార్యక్రమం లో మాజీ జడ్పీ కో ఆప్షన్ సభ్యులు మహమ్మద్ షరీఫ్ ఉద్దీన్,కాంగ్రెస్ పార్టీ నాయకులు బొబ్బాల నాగేశ్వరావు మరియు వృద్దులు తదితరులు పాల్గొన్నారు

## స్నేహితుని కుటుంబానికి అండగా నిలిచిన మిత్రబృందం



చౌటుప్పల్:(ప్రజా గొంతుక న్యూస్) చౌటుప్పల్ మున్సిపాలిటీ పరిధిలోని లక్కారం గ్రామానికి చెందిన రాచకొండ సతీష్ కుమార్ చారి అకస్మాత్తు మరణం మా అందరికీ చాలా తీవ్ర మనస్తాపాన్ని కలిగించింది.ఆయన కుటుంబం ఎదుర్కొంటున్న బాధలో మా వంతుగా నిలబడి సహాయం చేయడానికి, ఆయనతో కలిసి చదువుకున్న పదవ తరగతి 1999%-%2000 స్నేహితులందరం ఏకమై, మొత్తం 1,00,000/- (ఒక లక్ష రూపాయలు) ఆర్థిక సహాయం అందజేయడం జరిగింది.ఈ కష్ట సమయంలో ఆయన కుటుంబానికి ఇది కొంతమేర అండగా నిలుస్తుందని హృదయపూర్వకంగా ఆశిస్తున్నాము. సతీష్ ఆత్మకు శాంతి చేకూరాలని, కుటుంబ సభ్యులు ధైర్యంగా ఉండాలని దేవుడిని ప్రార్థించిన మిత్ర బృందం




### గంజాయి విక్రయిస్తున్న ఇద్దరు వ్యక్తులు అరెస్ట్:

## 150 గ్రాముల డ్రై గంజాయిస్వాధీనం

మందమర్రి సర్కిల్ ఇన్స్పెక్టర్ శశిధర్ రెడ్డి ప్రజా గొంతుక న్యూస్ ఉమ్మడి ఆదిలాబాద్ జిల్లా బ్యూరో మామిడాల రవీందర్ మంచిర్యాల జిల్లా ఆదివారం మందమర్రి సర్కిల్ పోలీసులు ) చేపట్టిన ప్రత్యేక నిఘాలో గంజాయి విక్రయిస్తున్న ఇద్దరు వ్యక్తులను అరెస్టు చేసి, వారి వద్ద నుంచి 150 గ్రాముల డ్రై గంజాయిని స్వాధీనం చేసుకున్నారు.మందమర్రి ఎస్ఐ ఎస్. రాజశేఖర్ రామకృష్ణాపూర్ పోలీస్ సిబ్బందితో పెట్రోలింగ్ నిర్వహిస్తుండగా, రామకృష్ణాపూర్ సమీపంలోని ఎస్.సి.సి.ఎల్. ఏరియా ఆసుపత్రి వద్ద ఇద్దరు వ్యక్తులు అనుమానాస్పదంగా .గంగాధరి పృద్వితేజ రామకృష్ణాపూర్ ఎస్.కె. గౌసియా మంచిర్యాల వారిని అదుపులోకి తీసుకొని విచారించగా 150 గ్రాముల డ్రై గంజాయి ప్యాకెట్‌ను స్వాధీనం చేసుకున్నారు. అనంతరం జరిపిన విచారణలో, నిందితురాలు ఎస్.కె. గౌసియా మహారాష్ట్రలోని బల్లార్షా రైల్వే స్టేషన్ వద్ద గంజాయిని తక్కువ ధరకు కొనుగోలు చేసి, ఇక్కడ పృద్వితేజ తో గంజాయిని యువతకు అమ్ముతున్నట్లు వెల్లడైంది. నిందితుల వద్ద నుంచి గంజాయితో పాటు, విక్రయానికి సంబంధించిన రూ. 1,500/- నగదును, ఒక మొబైల్ ఫోన్‌ను స్వాధీనం చేసుకున్నారు.ఈ సందర్భంగా మందమర్రి సర్కిల్ ఇన్‌స్పెక్టర్ శశిధర్ రెడ్డి మాట్లాడుతూ, యువత భవిష్యత్తును నాశనం చేసే గంజాయి, డ్రగ్స్ విక్రయాలపై పోలీసులు కఠినంగా వ్యవహరిస్తారని స్పష్టం చేశారు. ఎవరైనా గంజాయి కొనుగోలు చేసినా, విక్రయించినా చట్టపరమైన చర్యలు తప్పవని హెచ్చరించారు.

## శ్రీ పుట్టపర్తి సాయిబాబా శత జయంతి వేడుకలు



చౌటుప్పల్:(ప్రజా గొంతుక న్యూస్) శ్రీ శ్రీ పుట్టపర్తి సాయిబాబా శత జయంతి వేడుకలు చౌటుప్పల్ బస్టాండ్ వద్ద శ్రీ పుట్టపర్తి సాయిబాబా శతజయంతి ఉత్సవాలు ఘనంగా జరిపారు.ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథిగా చౌటుప్పల్ మున్సిపాలిటీ మాజీ వైస్ చైర్మన్ బత్తుల శ్రీశైలం గౌడ్ విచ్చేసి శ్రీ పుట్టపర్తి సాయిబాబా చిత్రపటానికి పూలమాలవేసి శతజయంతి ఉత్సవాలు ప్రారంభించారు. అనంతరం భక్తులకు శ్రీశైలం చేతుల మీదుగా అన్న ప్రసాదం పంపిణీ చేయడం జరిగినది.ఈ కార్యక్రమంలో పుట్టపర్తి సాయిబాబా భక్తులు మంచి కంటి భాస్కర్ గుప్తా బిఎస్ఎన్ఎల్ మూర్తి గజ్జల భాస్కర్ గుంటూరు ఆంజనేయ చారి మధుసూదన్ రెడ్డి మంచాల ఎల్లయ్య శివమణి బాలరాజ్ ఉప్పల కృష్ణ డి శ్రీదేవి ఏ వినోద పుట్టపర్తి సాయిబాబా భక్తులు మొదలగున వారు పాల్గొన్నారు.

## అమీర్ అలి ఫౌండేషన్ తరపున జర్నలిస్టులకు చిరు సన్మానం....



ప్రజా గొంతుక న్యూస్ ప్రతినిధి/షేక్ షాకీర్: హాలియా: నవంబర్23 నల్గొండ జిల్లా నాగార్జున సాగర్ నియోజక వర్గం అమీర్ అలీ ఫౌండేషన్ తరపున సేవ కార్యక్రమాలని ప్రజలకి చేరవేస్తూ సమాజసేవలో స్ఫూర్తి నిచ్చే రిపోర్టర్స్ కి ఆత్మీయ సన్మానం ప్రజా గొంతుక న్యూస్ ప్రతినిధి షేక్ షాకీర్ కి ప్రశంస పత్రం అందించి వారికి కృతజ్ఞతలు తెలపటం జరిగిందిముఖ్య అతిదులు గా ఎస్కె. షరీఫ్ టీచర్, రామూర్తి, యండి. నయీమ్, ఎస్కె గౌస్ బాబా ఈ కార్యక్రమం లో జర్నలిస్టులు యండి అబ్రార్ మొహినుద్దీన్, శంకర్ యడవెల్లి, ఎన్. లింగారెడ్డి, కె. శ్రీనివాస్ రెడ్డి, ఎస్.కె. షాకీర్, జి. అజయ్ తదితరులు పాల్గొన్నారు...

## నూతన వధూవరులకు ఆశీర్వాదాలు అందించిన ఎర్ర శేఖర్



జడ్చర్ల, నవంబర్ 23(ప్రజా గొంతుక) జడ్చర్ల నియోజకవర్గ మాజీ శాసనసభ్యులు ఎర్ర శేఖర్ శనివారం రాత్రి జడ్చర్ల పట్టణ కేంద్రంలోని ఎం.కె. గార్డెన్స్‌లో ఘనంగా జరిగిన వివాహ మహోత్సవంలో పాల్గొన్నారు.ప్రముఖ వ్యాపారవేత్త శ్రీ అనుప రామస్వామి కుమారుడి వివాహ వేడుకలో ఆయన ప్రత్యేక అతిథిగా హాజరయ్యారు. నూతన వధూవరులను దగ్గరకు పిలిపించి సాదరంగా ఆశీర్వదించి, దంపతులకు శుభాకాంక్షలు తెలియజేశారు.ఈ సందర్భంగా ఎర్ర శేఖర్ మాట్లాడుతూ “ప్రజల సుఖదుఃఖాల్లో ఎప్పుడూ పాలుపంచుకునే అవకాశం దొరకడం నా అదృష్టం. ఈ శుభకార్యంలో పాల్గొని నూతన దంపతులను ఆశీర్వదించడం సంతోషంగా ఉంది” అని పేర్కొన్నారు.వివాహ వేడుకకు జడ్చర్ల నియోజకవర్గం నలుమూలల నుంచి పెద్ద సంఖ్యలో స్థానిక నాయకులు, కాంగ్రెస్ శ్రేణులు, అభిమానులు హాజరై నూతన దంపతులను ఆశీర్వదించారు.ఎర్ర శేఖర్ ప్రజలతో మమేకమైన నాయకుడిగా ఎప్పటికప్పుడు ఇలాంటి కుటుంబ కార్యక్రమాల్లో పాల్గొంటూ ఆప్తులందరికీ ఆదర్శంగా నిలుస్తున్నారు.



## ఈ నెల 26 న జరిగే నిరసన కార్యక్రమాన్ని జయప్రదం చేయండి

సంయుక్త కిషన్ మోర్చా నాయకులుప్రజా గొంతుక నవంబర్ 23 అశ్వరావుపేట నియోజకవర్గం ప్రతినిధి కేంద్ర ప్రభుత్వం అనుసరిస్తున్న కార్మిక కర్షక వ్యతిరేక విధానాలకు వ్యతిరేకంగా ఈనెల 26వ తారీఖున దేశవ్యాప్తంగా జరగబోయే నిరసన కార్యక్రమాన్ని జయప్రదం చేయాలని అఖిలభారత ఐక్య రైతు సంఘం జిల్లా ఉపాధ్యక్షులు కల్లూరి కిషోర్,తెలంగాణ వ్యవసాయ కార్మిక సంఘం జిల్లా సహాయ కార్యదర్శి ముదిగొండ రాంబాబు,తెలంగాణ రైతు సంఘం జిల్లా సహాయ కార్యదర్శి నరాటి రమేష్,పిలుపునిచ్చారు ఈరోజు ములకలపల్లి మండల కేంద్రంలో జరిగిన సంయుక్త కిసాన్ మోర్చా సమావేశంలో మాట్లాడుతూ.రైతాంగ సమస్యల మీద దేశవ్యాప్తంగా జరిగిన ఉద్యమం సందర్భంలో కేంద్ర ప్రభుత్వం రైతాంగానికి రాతపూర్వకంగా ఇచ్చిన హామీలను అమలు చేయాలని డిమాండ్ చేశారు.ముఖ్యంగా కనీస మద్దతు ధర స్వామినాధన్ సిపార్సులు అమలు గ్యారెంటీ చేయాలని,రైతులకు వ్యవసాయ కార్మికులకు సమగ్ర రుణమాఫీ పథకాన్ని ప్రకటించాలని ఇప్పటికే రుణగ్రహీతులైన రైతులపై చట్ట విరుద్ధ వేధింపులు ఆపి రైతులకు వడ్డీ లేని రుణాన్ని అమలు చేయాలని దీని కోసం ఆర్బిఐ నాబార్డ్ కి నిధులు కేటాయించాలని కార్మికులకు రక్షణగా ఉన్న కార్మిక చట్టాలను రద్దుచేసి వాటి స్థానంలో నాలుగు లేబర్ కోర్టులను తెచ్చే ఆలోచన కేంద్ర ప్రభుత్వం మానుకోవాలని డిమాండ్ చేశారు.లేని పక్షంలో మళ్ళీ దేశ వ్యాపిత ఉద్యమం ప్రారంభిస్తామని హెచ్చరించారు.ఈ కార్యక్రమంలో తెలంగాణ రైతు సంఘం జిల్లా సహాయ కార్యదర్శి ఊకంటి రవికుమార్,వ్యవసాయ కార్మిక సంఘం జిల్లా నాయకులు పోతుగంటి లక్ష్మణ్,నకిరేకంటి నాగేశ్వరరావు మరియు అనుమల సాయి తదితరులు పాల్గొన్నారు.



## జాతీయ పార్టీలు రెండు కలిసి

### బీసీలను రాజకీయపరంగా అణచివేస్తున్నాయి

భీమారం మండల ప్రజా గొంతుక ప్రతినిధి చంద్రశేఖర్ నాంపల్లి:తెలంగాణ రాష్ట్రంలో బీసీల జనాభా 60 శాతం పైగా ఉన్న,బీసీలకు 42% రిజర్వేషన్లు అమలు చేస్తామని రాష్ట్ర ప్రభుత్వం జీవో నెంబర్ 9ని మొన్నటికి మొన్న విడుదల చేసిందనీ, ఈ రిజర్వేషన్లను రాజ్యాంగబద్ధంగా అమలకు ఎలాంటి ప్రయత్నాలు చేయకుండా మళ్లీ ఇప్పుడు తొమ్మిది జీవోను రద్దు చేసి బీసీ రిజర్వేషన్లను 22% పరిమితం చేస్తూ 46 జీవో తీసుకొచ్చి బీసీల రాజకీయ అనిచివేతకు పాల్పడుతున్నారు.రాష్ట్రంలో రెడ్లను ఎక్కువ మంది సర్పంచులుగా చేసి, సర్పంచ్ నుండి ముఖ్యమంత్రులుగా, కేంద్ర మంత్రులుగా ఉన్న వారి ప్రయోజనాల కోసమే జీవో నెంబర్ 46 ఉపయోగపడుతుందని ఈ జీవో బీసీలకు రాజకీయంగా ఉరితాడు లాంటిదని బిజెపి,కాంగ్రెస్ పార్టీలు రాష్ట్రంలో బీసీ రిజర్వేషన్ల బిల్లుకు అసెంబ్లీలో మద్దతు పలికారని, రాష్ట్ర బంద్ లో భాగస్వామ్యం అయ్యారని, ఇదే స్ఫూర్తితో జాతీయ పార్టీలు అయిన వీరు కేంద్ర రాష్ట్ర ప్రభుత్వాలు కలిసి పార్లమెంటులో 42 శాతం రిజర్వేషన్ల బిల్లును ఆమోదింప చేయడానికి ప్రయత్నం చేసి ఉంటే రాజ్యాంగ సవరణ ద్వారా బీసీలకు పెద్దవద్దమైన రిజర్వేషన్లు అమలు జరిగే అవకాశం ఉండేదని, కానీ ఏమి ప్రయత్నించకుండా రిజర్వేషన్ల విషయంలో రెండు పార్టీలు కలిసి బీసీలను బలి పశువు చేశారు.జీవో నెంబర్ 46 ను తక్షణమే రద్దు చేయాలని, జీవో నెంబర్ 9 మాత్రమే అమలు చేయాలి జీవో నెంబర్ 46 విడుదలను వ్యతిరేకిస్తూ జీవో ప్రతులను దగ్ధం చేసి కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాలకు తమ నిరసనను తెలియజేయడం జరిగింది.అంతేకాకుండా మంచిర్యాల జిల్లాలో 306 గ్రామ పంచాయతీలకు 23 గ్రామ పంచాయతీలను, చెన్నూరు నియోజకవర్గంలో 101 గ్రామ పంచాయతీలకు గాను కేవలం 3 గ్రామ పంచాయతీలను మాత్రమే బీసీలకు రిజర్వేషన్లు కేటాయించారు ఈ లెక్కమ కనీసం 3% కూడా బీసీలకు కేటాయించలేదు ఇక భీమారం మండలంలో 11 గ్రామ పంచాయతీలకు గాను ఒక్క గ్రామ పంచాయతీని కూడా బీసీకి కేటాయించకుండా బీసీలకు తీవ్రమైన అన్యాయం చేయడం జరిగింది ఈ విషయంలో భీమారం మండలంలోని అన్ని బీసీ కులాల బీసీ నాయకులంతా ఒక్కటిగా పోరాడి బీసీలకు జనాభా ప్రకారం విద్యా ఉద్యోగ రాజకీయంగా అన్ని రంగాలలో రిజర్వేషన్లను అమలుచేసేదాకా ఈ పోరాటం జరుగుతుందని భవిష్యత్తు కార్యచరణ రూపొందించడం జరిగింది.

## నూతన రోడ్డు పనులు ప్రారంభానికి ముఖ్యఅతిథిగా విచ్చేసిన పిఎసిఎస్ చైర్మన్ చిడెం మోహన్రావు



వెంకటాపురం, నవంబర్ 23 ప్రజా గొంతుక న్యూస్ ప్రతినిధి సతీష్ : ములుగు జిల్లా, వెంకటాపురం మండలం, పాత్రపురం గ్రామం, లో నూతన %ఎ౨% రోడ్డు పనులు ప్రారంభానికి భూమి పూజకి ముఖ్య అతిథులుగా వచ్చిన ప్రాథమిక సహకార సంఘం చైర్మన్ చిడెం మోహన్రావు, మండల కాంగ్రెస్ అధ్యక్షులు సయ్యద్ హుస్సేన్ అన్ని వర్గాల ప్రజలకు సమాన న్యాయం చేస్తూ అభివృద్ధిని వేగవంతం చేయడమే ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి ప్రభుత్వ లక్ష్యమని వారు స్పష్టం చేశారు. పాత్రపురం పంచాయతీ పాలెం గ్రామం నుంచి గోదావరి పాయ వరకు రోడ్డు నిర్మాణానికి ప్రభుత్వం రూ.90 లక్షల నిధులు విడుదల చేసింది. ఆదివారం గ్రామంలో నిర్వహించిన కార్యక్రమంలో కొబ్బరికాయలు కొట్టి రోడ్డు పనులను ప్రారంభించారు. దశాబ్దాలుగా ఆర్ అండ్ బి రహదారి నుంచి గోదావరి పాయ వరకు రోడ్డు లేక రైతులు, గ్రామస్తులు తీవ్ర ఇబ్బందులు పడుతున్న విషయాన్ని స్థానిక కాంగ్రెస్ నాయకులు భద్రాచలం ఎమ్మెల్యే డాక్టర్ తెల్లం వెంకట్రావు, మంత్రి సీతక్క దృష్టికి తీసుకెళ్లగా ప్రభుత్వం నిధులు మంజూరు చేసినట్లు తెలిపారు. రోడ్డు పనులు నాణ్యతా ప్రమాణాలతో, వేగవంతంగా పూర్తి చేయాలని ఈ సందర్భంగా నాయకులు కోరారు. కార్యక్రమంలో దూడ సురేష్, కొప్పుల వెంకటేశ్వరరావు, చిరంజీవి, వెంకటేష్, పండా జయబాబు, రైతులు, గ్రామస్తులు పెద్ద సంఖ్యలో పాల్గొన్నారు.

## -జాతీయ న్యాయ దినోత్సవం



-టి వి వి యు జిల్లా జనరల్ సెక్రెటరీ నరసింహులు జోగులాంబ గద్వాల జిల్లా ప్రతినిధి నవంబర్ 23 (ప్రజా గొంతుక):తెలంగాణ వ్యవసాయ వృత్తిదా రుల ట్రేడ్ యూనియన్ (టివివి యూ) నేడు గద్వాల జిల్లా హెడ్ కోటర్ లో ప్రెస్ మీటింగ్ ఏర్పాటు చేసి జిల్లా జనరల్ సెక్రెటరీ ఎం.జీనరసింహులుమాట్లాడుతూ..భారతదేశంలో జాతీయ న్యాయ దినోత్సవా న్ని ప్రతి సంవత్సరం నవంబర్ 26 న జరుపుకుంటారు 1979 నాటి సుప్రీంకో ర్టు ప్రధాన న్యాయమూర్తి ప్రతి సంవత్స రం నవంబర్ 26 న నేషనల్ లా డే నిర్వహించాలని ప్రకటించారు1949 లో భారత రాజ్యాంగం కమిటీ రాజ్యాంగ ముసాయిదను చేపట్టింది కమిటీ సభ్యులు 1949 నవంబర్ 26వ తేదీన తోలి ముసాయిది పత్రులపై సంతకాలు చేశారు.1950 జనవరి 26 వ తేదీ నుండి అమల్లోకి వచ్చింది రాజ్యాం గ మౌలిక లక్ష్యం, సామాజిక, ఆర్థిక, రాజకీయ న్యాయాన్ని అందరికీ సమానముగా అందించడం కాబట్టి రాజ్యాంగం ముసాయిదా పత్రుల తొలి సంతకాల రోజైన నవంబర్ 26 వ తేదీని జాతీయ న్యాయ దినోత్స వంగా ఎంచుకున్నారు ఈ దినోత్స వం నాడు న్యాయవాదుల సమావే శ మై న్యాయాన్ని కాపాడుతామని ప్రతిజ్ఞ చేస్తారు భారత రాజ్యాంగం ముసాయిదా కమిటీ చైర్మన్ భారత రత్న డాక్టర్ బాబాసాహెబ్ అంబేద్క ర్ 1949 నవంబర్ 25 న భారత రాజ్యాంగం తుది ముసాయిదాను డాక్టర్ రాజేంద్రప్రసాదుకు రాజ్యాం గాన్ని అంబేద్కర్ గారు సమర్పిం చారు. ఇలాంటి రాజ్యాంగాన్ని రక్షించుకోవడానికి బి ప్రకాష్ గారు తలపెట్టిన ఈనెల 26న గద్వాల లో జరిగే రాజ్యాంగ దినోత్సవ బీమా ఆర్మీ మహా ర్యాలీని విజయవంతం చేయాలని తెలంగాణ వ్యవసాయ వృత్తిదారుల యూనియన్ పెద్ద ఎత్తున మద్దతు తెలుపుతుందిప్రజా సంఘ నాయకులు మధుసూ దన్ బాబు నాగర్ దొడ్డి వెంకటరా ములు కురువపల్లయ్య సీనియర్ నాయకులు దండోరా ఆంజనే యులు పోరాకుల సంఘం నేత విజయభాస్కర్ రెడ్డి డాక్టర్ రాజు రహిమాన్ ఇంకా తదితరులు అంద రూ పెద్దతన పాల్గొంటున్నారు కనుక అన్ని ప్రజా సంఘాలు ఈ ర్యాలీకి మద్దతు తెలుపుతూ పెద్ద ఎత్తున విజయవంతం చేయాలని యూనియన్ తరపున వారు కోరారు.

RNI:TGTEL/25/A1032
ప్రత్యక్ష
ప్రజా గొంతుక
తెలుగు దినపత్రిక
ఎడిటర్: గుండ రాజు
చీఫ్ ఎడిటర్: చింతల మధుకృష్ణ





## లయన్స్ క్లబ్ ఆఫ్ చౌటుప్పల్ సేవ ఆధ్వర్యంలో ఉచిత వైద్య శిబిరం

రేపాల మదన్మోహన్ లైన్స్ క్లబ్ నల్లగొండ జిల్లా గవర్నర్ చౌటుప్పల్:(ప్రజా గొంతుక న్యూస్) లయన్స్ క్లబ్ ఆఫ్ చౌటుప్పల్ సేవ ఆధ్వర్యంలో యశోద హాస్పిటల్ వారి సౌజన్యంతో చౌటుప్పల మున్సిపాలిటీలోని బంగారిగడ్డ ప్రాథమిక పాఠశాల నందు లయన్స్ క్లబ్ నల్లగొండ జిల్లా గవర్నర్ రేపాల మదన్మోహన్ విచ్చేసి ఉచిత వైద్య శిబిరం ప్రారంభించడం జరిగింది.ఈ సందర్భంగా మాట్లాడుతూ లైన్స్ క్లబ్స్ ఇంటర్నేషనల్ ఫౌండేషన్ ఏర్పడి 108 సంవత్సరాలు గడిచి ప్రపంచవ్యాప్తంగా 210 దేశాలలో విస్తరించి భారతదేశ వ్యాప్తంగా 15 లక్షల సభ్యులతో ప్రతి సంవత్సరం వందల కోట్ల రూపాయలతో సేవా కార్యక్రమాలు నిర్వహిస్తున్నటువంటి సేవా సంస్థ లైన్స్ క్లబ్ ఇంటర్నేషనల్ సంస్థ అని అన్నారు.లైన్స్ క్లబ్ ఆఫ్ చౌటుప్పల్ సేవ ఏర్పడి పది సంవత్సరాలు నిండి అనేక సేవా కార్యక్రమాలు చౌటుప్పల ప్రాంతంలో నిర్వహిస్తూ జిల్లాలోని మంచి గుర్తింపు ఉన్న సేవా సంస్థగా పేరు రావడం చాలా సంతోషమని అన్నారు. ఈరోజు ఉచిత వైద్య శిబిరం ద్వారా పేదవారికి పరీక్షలు చేసి ఉచిత మందుల పంపిణీ కార్యక్రమం సభ్యుల సహకారంతో నిర్వహించడం గొప్ప విశేషం అన్నారు.ఈ కార్యక్రమంలో జోన్ చైర్మన్ పోలోజు శ్రీనివాస్, చారి ట్రస్ట్ చైర్మన్ దాచేపల్లి ప్రకాష్ గుప్తా, లైన్స్ క్లబ్ ఆఫ్ చౌటుప్పల్ సేవ అధ్యక్షులు తిరందాస్ జగన్నాథ్, కార్యదర్శి అతహర్ పాషా, కోశాధికారి సిలివేరు మంగయ్య, జిల్లా కమిటీ సభ్యులు గోశిక కరుణాకర్, మోగుదాల రమేష్ ,క్లబ్ సభ్యులు కాసుల వెంకటేశం, కటకం ప్రశాంత్, కొసనం రాంరెడ్డి, వేముల నరసింహ, కాంసెట్టి చంద్రశేఖర్ వనం రాజు, దాచేపల్లి శ్రీనివాస్, చింతల ప్రభాకర్ రెడ్డి, సంపూర్ణ చారి ,యశోద హాస్పిటల్ డాక్టర్లు, సిబ్బంది ,పాల్గొనడం జరిగింది.



## అమీర్ అలీ ఫౌండేషన్ ఆధ్వర్యంలో పాత్రికేయులకు సన్మానం....

సేవ మార్గమే తన సంకల్పం.... అమీర్ ఫౌండేషన్ సేవలు అభినందనీయం.... ప్రజా గొంతుక న్యూస్ ప్రతినిధి/ షేక్ షాకీర్: హాలియా: నవంబర్:23 నల్గొండ జిల్లా అనుమల మండలం హాలియా మున్సిపాలిటీలో ఇన్స్ట్రక్షన్ బంగ్లాలో పత్రిక మిత్రులకు సన్మాన కార్యక్రమం ఏర్పాటు చేయడం జరిగింది. పాత్రికేయుల సేవలను గుర్తించి ప్రభుత్వానికి ప్రజలకు మధ్యన వారధి ఉంటూ ప్రజల సమస్య లను ప్రభుత్వానికి చేరవేస్తూ నిజాన్ని నిర్భయంగా వెలికి తీస్తూ పనిచేస్తున్న పత్రిక మిత్రులను అమీర్ అలీ ఫౌండేషన్ వ్యవస్థాపకుడు అమీర్ అలీ చిరు కానుకగా జర్నలిస్తులకు శాలువాతో సన్మానం చేయడం జరిగింది. ముఖ్య అతిదులు గా ఎస్కె. షరీఫ్ టీచర్, రామూర్తి, యండి. నయీమ్, ఎస్కె గౌస్ బాబా ఈ కార్యక్రమం లో జర్నలిస్టులు యండి అబ్రార్ మొహినుద్దీన్, శంకర్ యడవెల్లి, ఎన్. లింగారెడ్డి, కె. శ్రీనివాస్ రెడ్డి, ఎస్.కె. షాకీర్, జి. అజయ్ తదితరులు పాల్గొన్నారు...



## వజ్రేస్ యాదవ్ కి శుభాకాంక్షలు తెలియజేసిన తుంగతుర్తి రవి.

మేడిపల్లి మండలం ప్రజా గొంతుక ప్రతినిధి మేడ్చల్%-%మల్కాజ్గిరి జిల్లా కాంగ్రెస్ పార్టీ అధ్యక్షుడిగా శ్రీ తోటకూర వజ్రేష్ యాదవ్ ఎన్నికైన సందర్భంగా పీర్జాదిగూడ మున్సిపల్ కార్పొరేషన్ కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు తుంగతుర్తి రవి బోడుప్పల్‌లోని వారి స్వగృహమున కలసి శుభాకాంక్షలు తెలిపారు.ఈ సందర్భంగా తుంగతుర్తి రవి మాట్లాడుతూ తోటకూర వజ్రేష్ యాదవ్ నాయకత్వంలో మేడ్చల్ జిల్లా కాంగ్రెస్ పార్టీ పటిష్టమైన కార్యకర్తలు పార్టీ అభివృద్ధి చెందడంలో మరింత ముందుకు వెళుతుందని విశ్వసిస్తున్నాం. తెలంగాణ రాష్ట్ర ముఖ్యమంత్రి శ్రీ రేవంత్ రెడ్డి నాయకత్వంలో ఎంతో ప్రతిష్టాత్మకంగా పేదలకు అందించే సన్న బియ్యం గాని, గృహలక్ష్మి పథకం గాని ,ఉచిత బస్ సర్వీస్ గాని ,ఇలా ఎన్నో కార్యక్రమాలు ప్రజల్లోకి తీసుకువెళ్లి కాంగ్రెస్ పార్టీని మరింత పటిష్టంగా ఏర్పాటు చేయడంలో రాష్ట్ర ప్రభుత్వం అమలు చేస్తున్న సంక్షేమ పథకాల ఫలాలు ప్రతి పేద కుటుంబానికి చేరే విధంగా, పార్టీ పటిష్టమైన ప్రజా వ్యూహాలతో ముందుకు సాగుతుంది" అని అన్నారు.ఈ కార్యక్రమంలో జంగాచారి,వంగూరి పరమేష్, పవన్ గౌడ్, పాండురంగ రెడ్డి, సతీష్, భాష గౌడ్ తదితరులు పాల్గొన్నారు.



## కొండగట్టులో ప్రత్యేక పూజలు

### నిర్వహించిన కాంగ్రెస్ జిల్లా అధ్యక్షుడు చొప్పదండి ఎమ్మెల్యేమేడిపల్లి సత్యం

ప్రజా గొంతుక/ మల్యాల నవంబర్ 23 మల్యాల మండలం లో కొండగట్టు ఆంజనేయస్వామి దర్శించుకున్న కరీంనగర్ జిల్లా కాంగ్రెస్ పార్టీ అధ్యక్షుడిగా ఎన్నికైన చొప్పదండి ఎమ్మెల్యే డాక్టర్ మేడిపల్లి సత్యం కొండగట్టు శ్రీ అంజన్న స్వామివారిని దర్శించుకున్నారు. పార్టీ అధ్యక్ష బాధ్యతలు చేపట్టిన తర్వాత సత్యం ఉదయం కుటుంబ సభ్యులతో కలిసి కొండగట్టు దేవస్థానానికి వెళ్లి ప్రత్యేక పూజలు నిర్వహించారు. తర్వాత ఆలయ అర్చకులు ఆయనకు ఆశీర్వచనాలు అందించారు.ఈ సందర్భంగా మేడిపల్లి సత్యం మాట్లాడుతూ, తనపై నమ్మకంతో జిల్లా పార్టీ అధ్యక్ష పదవిని అందించిన పార్టీ హైకమాండ్‌కు కృతజ్ఞతలు తెలిపారు. జిల్లాలో కాంగ్రెస్ పార్టీ పునరుత్థానానికి నిత్యం కృషి చేస్తానని, కార్యకర్తలకు తోడుగా ఉంటానని పేర్కొన్నారు. తద్వారా ప్రజాసేవే తన ధ్యేయమని అభిప్రాయపడ్డారు ఈ కార్యక్రమంలో మల్యాల కొడుమ్యాల మండలల కాంగ్రెస్ పార్టీ నాయకులు తదితరులు పాల్గొన్నారు



## క్రీడల్లో రాణించి జీవితంలో స్థిరపడాలి..

వాలీబాల్ క్రీడాకారునికి ప్రజా సంఘాల ఆధ్వర్యంలో ఘనంగా సన్మానం.కులకచర్ల,ప్రజా గొంతుక న్యూస్: వికారాబాద్ జిల్లా కులకచర్ల మండల కేంద్రంలో పెద్దగెట్ అంబెద్కర్ ప్రధాన చౌరస్తా దగ్గర ఇప్పయిపల్ల గ్రామ వాస్తవ్యులు దుల్లకాడి మొగులయ్య ఎమ్మార్పియస్ మండల ఉపాధ్యక్షులు కుమారుడు నరేష్ కుమార్ ఇటీవల జరిగిన అండర్ -19 నేషనల్ వాలీబాల్ క్రీడా పోటీలకు ఎనికైనా సందర్భంగా ప్రజా సంఘాల ఆధ్వర్యంలో ఘనంగా సన్మానించడం జరిగింది.ఈ సందర్భంగా వికారాబాద్ జిల్లా పిఎస్ హెచ్ఎంఎ అధ్యక్షులు తుప్పలి ఆనంద్ కుమార్,ఎమ్మార్పియస్ జిల్లా నాయకులు నాగని వెంకట్రాములు మాట్లాడుతూ క్రీడల్లో రాణించి జీవితంలో స్థిరపడాలని సూచించారు.ఈ కార్యక్రమంలో సాలెటి రవికుమార్ పంచాయతీ కార్యదర్శి,జెట్టిగాళ్ల వెంకట్ మిషన్ భగీరత అధ్యక్షలు,ఎమ్మార్పియస్ మండల అధ్యక్షులు కొమ్ము శ్రీనివాస్,దండు వెంకటయ్య కారోబార్,శివాని బాబాయ్య డీలర్, శివాని ఎల్లయ్య,దండు వెంకట్ బిఎస్పి తాలూకా ఇంచార్జి, రాములు,శివాని పెద్ద నర్సిములు, శివాని భీమయ్య ఆచారి, సాయిలు,దొమ్మ రమేష్,కొనిగల్ల శ్రీనివాస్,శివాని కృష్ణ,కొనిగల్ల రాజు,కోస్గి మొగులయ్య,ఎర్రం మల్లయ్య,తదితరులు పాల్గొన్నారు.

## ములుగుజిల్లావరుసగా మూడోసారి డీసీసీ అధ్యక్షునిగా అశోక్



ములుగు నవంబర్ 23 ప్రజా గొంతుక న్యూస్ ప్రతినిధి సతీష్ : ములుగు జిల్లా కాంగ్రెస్ పార్టీ అధ్యక్షునిగా పైడాకుల అశోక్ పగ్గాలు అందుకోనున్నారు. గోవిందరావుపేట మండలం చల్వాయి గ్రామానికి చెందిన అశోక్ కు ఈ పదవి దక్కడం ముచ్చటగా మూడోసారి. 2019లో జిల్లా ఏర్పాటు అయ్యాక డీసీసీ అధ్యక్షునిగా నియామకమైన నల్లెల్ల కుమారస్వామి అకాల మరణంతో జిల్లా అధ్యక్ష బాధ్యతలు చేపట్టిన అశోక్ రెండో సారి కూడా లాంఛనంగా ప్రెసిడెంట్ గా బాధ్యతలు నిర్వర్తించారు. మంత్రి సీతక్కకు ప్రధాన అనుచరునిగా పేరు తెచ్చుకున్న ఆయన ములుగు నియోజకవర్గంలో 2023లో జరిగిన అసెంబ్లీ ఎన్నికల్లో మంత్రి సీతక్క గెలుపుకు తీవ్రంగా కృషి చేశారు. అయితే కాంగ్రెస్ అధిష్టానం రెండు సార్లు చేసిన వ్యక్తులకు మళ్లీ అధ్యక్ష పదవి దక్కదు అనడంతో కొంత సందేహం కలిగినా రానున్న పంచాయతీ ఎన్నికలతో పాటు జడ్పీ పీఠం ఎస్టీలకు రిజర్వు కావడంతో ములుగు జిల్లా కాంగ్రెస్ పార్టీ అధ్యక్ష పీఠం మళ్లీ పైడాకుల అశోక్ కే దక్కింది. ఆరుగురి నామినేషన్లలో ఆశావహులందరికీ ఈ నిర్ణయంతో నిరాశే ఎదురైనట్లయింది. కాగా, అశోక్ మూడోసారి అధ్యక్ష పీఠం ఎక్కనుండటంతో పలువురు హర్షం వ్యక్తం చేస్తున్నారు.



## శ్రీ పద్మావతి సమేత ప్రసన్న వెంకటేశ్వర స్వామి దేవాలయ నూతన కార్యవర్గం

ప్రజా గొంతుక/ మల్యాల నవంబర్ 23 మల్యాల మండలం లంబాడిపల్లి గ్రామంలో శ్రీ పద్మావతి సమేత ప్రసన్న వెంకటేశ్వర స్వామి దేవాలయం నూతన కార్యవర్గ ఎన్నికలు గ్రామంలో నిర్వహించబడ్డాయి. మొత్తం 21 మంది సభ్యులతో కూడిన కొత్త కార్యవర్గం ఏకగ్రీవంగా ఎన్నుకోబడింది.వ్యవస్థాపక గౌరవాధ్యక్షులుగా మరాటి సత్తయ్య ఎంపికయ్యారు. అధ్యక్షుడిగా కొమ్మనేవేని తిరుపతి (లంబాడిపల్లి), ఉపాధ్యక్షుడిగా బోడ గోవర్ధన్ (మల్యాల), ప్రధాన కార్యదర్శిగా మిల్కురి గంగారెడ్డి (లంబాడిపల్లి), సంయుక్త కార్యదర్శిగా దండు అశోక్ (తక్కళపల్లి), కోశాధికారిగా మరాటి శ్రీనివాస్ (లంబాడిపల్లి), మీడియా కన్వీనర్గా వంగల రమేష్ (మల్యాల ఎక్స్‌రోడ్), ప్రచార కార్యదర్శిగా కాలికంటి రాకేష్ (మల్యాల), సలహా మండలి కార్యదర్శిగా వోడ్నాల సత్యనారాయణ (మల్యాల) బాధ్యతలు స్వీకరించారు.సలహాదారులుగా అట్లా తిరుపతి రెడ్డి, కస్తూరి లక్ష్మీనారాయణ (తాటిపల్లి), లింగంపల్లి లక్ష్మారెడ్డి (లంబాడిపల్లి) నియమితులయ్యారు. కార్యవర్గ సభ్యులుగా సబ్బెనవేని మల్లయ్య, ఏడెల్లి చంద్రయ్య, కట్కూరి వెంకటేష్, గుజ్జం వెంకన్న, పెంట శ్రీనివాస్, బండారి రోహిత్, సిద్ది మోహన్, సంగ నారాయణ, పత్రి తిరుపతి, రౌతు రాజిరెడ్డి ఏకగ్రీవంగా ఎన్నికయ్యారు. ఈ కార్యక్రమంలో గ్రామ ప్రజలు భక్తులు తదితరులు పాల్గొన్నారు

## ఎన్టీఆర్ విగ్రహాన్ని ఆవిష్కరించనున్న మంత్రి తుమ్మల



ప్రజాగొంతుక న్యూస్ //సత్తుపల్లి ప్రతినిధి అద్దంకి నరసింహారావు దారుక బంజర్ లో ఎన్టీఆర్ విగ్రహాన్ని ఆవిష్కరించనున్న మంత్రి తుమ్మలకల్లూరు మండల పరిధిలోని దారుక బంజర గ్రామంలో ఆంధ్రప్రదేశ్ మాజీ ముఖ్యమంత్రి సినీ నటుడు స్వర్గీయ నందమూరి తారక రామారావులి గారి విగ్రహాన్ని రాష్ట్ర వ్యవసాయ శాఖ మంత్రి తుమ్మల నాగేశ్వరరావు గారు ఆవిష్కరించనున్నారు. సోమవారం ఉదయం 9 గంటలకు జరిగే ఈ విగ్రహ ఆవిష్కరణ కార్యక్రమంలో మంత్రి తుమ్మల గారితో పాటు సినీ నిర్మాత నందమూరి రామకృష్ణ, దెందులూరు శాసనసభ్యులు చింతమనేని ప్రభాకర్ తో పాటు వాసిరెడ్డి రామనాథం గారు, కృష్ణా జిల్లా టిడిపి నాయకులు పలువురు పాల్గొనున్నారు.ఈ కార్యక్రమంలో స్థానిక శాసన సభ్యురాలు డాక్టర్ మట్టా రాగమై దయానంద్ గారు కూడా పాల్గొనున్నారు.

## గొల్లపల్లి మండలంలో కొత్త ఫోక్ సింగర్ వనిత



జగిత్యాల జిల్లా నవంబర్ 23 ప్రజా గొంతుక న్యూస్ జగిత్యాల జిల్లా గొల్లపల్లి మండలం భీంరాజు పల్లి గ్రామానికి చెందిన కోలగాని వనిత భర్త మల్లయ్య వ్యవసాయం పనులకు వెళ్లేచోట తన సొంతంగా రాసుకున్న పాటలను పాడడంతో చుట్టూ ఉన్న అక్క చెల్లెలు చాలా సంతోష పడేవారు వనితకు చిన్నప్పటి నుండి పాటలు పాడడం చాలా ఇష్టమని పదవ తరగతి చదివే సమయంలో డిడి యాదగిరి నుండి పాటల పాడడం ప్రోగ్రాం లో పాటలు పాడాను కానీ నాకు సరైన సపోర్ట్ లేక బయటకు వెళ్లలేక కొన్ని సందర్భాల్లో చాలామందికి చెప్పాను నాకు అవకాశం ఇవ్వండి అని కానీ ఎవరు పట్టించుకోలేదు నేను సొంతంగా ఐదు పాటల వరకు రాశాను అందులో మూడు పాటలు ఒక అమ్మాయి నా దగ్గరకు వచ్చి నేను రాసిన పాటలు విని చాలా బాగున్నాయి అని నీకు యూట్యూబ్లో పాటలు పాడిస్తానని చెప్పి నా దగ్గర నుండి మూడు పాటలను తీసుకొని పోయి నాకు ఎలాంటి అవకాశం ఇవ్వలేదు నేను రాసిన పాటలు యూట్యూబ్ లో రావడంతో చాలా బాధపడ్డాను ఆ అమ్మాయి నన్ను చాలా మోసం చేసింది అనుకున్నా లక్ష్మీ పురం గ్రామానికి చెందిన మాజీ ఎంపీటీసీ గోవిందుల జలపతి నా దగ్గరకు వచ్చి నా పాటలు విని నేను ఒక సొంత యూట్యూబ్ ఛానల్ చేస్తున్నాను అందులో పాడగలవా అని అడిగారు నేను సొంతంగా రాసుకున్న పాటను పాడి వినిపించాను అప్పుడు అయినా పాట చాలా బాగుంది అని నన్ను హైదరాబాద్ స్టూడియోలో నాతో ( నా మరదల నీలమ్మ ) పాటను పాడించారు నాకు సపోర్టుగా గంగాధర్ నాయక్ పాడారు మరియు స్టూడియోలో ఉన్న ప్రతి ఒక్కరూ సహకరించారు ఈ పాటని స్నేహిత క్రియేషన్స్ యూట్యూబ్ ఛానల్ లో పెట్టడం జరిగింది ఇప్పుడు ఈ పాట చాలా మంది చూశారు నాలాంటి కొత్త సింగర్ ను ప్రోత్సహించినందుకు మరియు నా పాట చూసిన అభిమానులకు ధన్యవాదాలు తెలియజేశారు

RNI:TGTEL/25/A1032
ప్రత్యక్ష
ప్రజా గొంతుక
తెలుగు దినపత్రిక
ఎడిటర్: గుండ రాజా
చీఫ్ ఎడిటర్: చింతల మధుకృష్ణ
సోమవారం24నవంబర్2025





# షటిల్ కిట్టు ప్రథమ ద్వితీయ

## బహుమతులను బహుకరించిన చల్ల రాజేష్...!

భద్రాద్రి కొత్తగూడెం జిల్లా అశ్వాపురంమండల ప్రజా గొంతుక న్యూస్ నవంబర్/23బిఆర్ఎస్ పార్టీ ఎస్సీ సెల్ అధ్యక్షులు. అశ్వాపురం మండలం, కళ్యాణపురం గ్రామంలో ఆదివారం బిఆర్ఎస్ పార్టీ మండల ఎస్సీ సెల్ అధ్యక్షులు చల్ల రాజేష్ షటిల్ కిట్టు అందజేశారు. అదేవిధంగా ఈ టోర్నమెంట్లో విజేతలకు ప్రథమ, ద్వితీయ బహుమతులను ప్రధానం చేయనున్నారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ... యువత చెడు వ్యసనాలకు గురికాకుండా మద్యపానం, ధూమపానం, గంజాయి వంటి చెడు అలవాట్లు నుండి కాపాడేందుకు కే ఈ క్రీడలని, తెలియజేశారు.క్రీడలు దేహదారుడ్యానికి, శారీరకంగా బలంగా ఉండడానికి, ఉపయోగపడతాయని, ఈ టోర్నమెంట్లో ప్రతి ఒక్కరు క్రీడా స్ఫూర్తిని ప్రదర్శించి శాంతియుత వాతావరణం లో జరుపుకోవాలని కోరారు. ఈ కార్యక్రమంలో... బిఆర్ఎస్ పార్టీ మాజీ వార్డ్ మెంబర్ బానోతు నాగేష్, మేకల రాజేష్, ఎన్నా సుధీర్, కాకర్ల ప్రదీప్, మేకల సాగర్, ఉయ్యాల నవీన్, ఎడవలసిద్దు, అన్నపురెడ్డి జోయల్, పిట్ట చంటి, వంశీ, శరత్, అశోక్, భార్గవ్,నితీష్ పవన్,కళ్యాణ్ పాల్గొన్నారు



# వడ్డేపల్లి మండల ఎంపీడీవో సమక్షంలో అఖిలపక్ష సమావేశం

జోగులాంబ గద్వాల జిల్లా అల్లం పూర్ నియోజకవర్గం వడ్డేపల్లి మండల కేంద్రం శాంతినగర్ పట్టణంలో ఎంపీడీవో కార్యాలయం నందు గ్రామపంచా యతీలకు సంబంధించిన వార్డుల యొక్క మహిళల రిజర్వేషన్లను ఎంపీడీవో రామకృష్ణ ఆధ్వర్యంలో అఖిలపక్ష సమావేశంలో వివిధ పార్టీల మండ ల అధ్యక్షులు పాల్గొని లక్కీ డిప్ పద్ధతి ప్రకారం గ్రామ పంచాయతీల వార్డుల యొక్కఎస్సీ ఎస్టీ బిసి మహిళా రిజర్వేషన్లను లక్కీడి పద్ధతి ద్వారా ఎంపిక చేయడం జరిగింది వడ్డేపల్లి మండల కేంద్రంలో మొత్తం 10 గ్రామ పంచాయతీలకు గాను 94 వార్డులు కలవు ఈ వార్డులలో లక్కిడిప్ పద్ధతి ప్రకారం 41 మహిళా రిజర్వేషన్లు కాగా 53 అన్ రిజర్వ్ (జనరల్) కేటగిరీలుగా తేలడం జరిగింది ఈ కార్యక్రమంలో వడ్డేపల్లి మండల బిజెపి అధ్యక్షులు బోయ నాగరాజు వివిధ పార్టీల అధ్యక్షులు ఎంపీడీవో రామకృష్ణ ఎంపీడీవో జూనియర్ అసిస్టెంట్ తిరుపాల్ వివిధ గ్రామ పంచాయతీ సిబ్బంది పాల్గొన్నారు.

# మహిళలకు ఇందిరమ్మ చీరలు పంపిణీ చేసిన రాజగోపాల్ రెడ్డి





చౌటుప్పల్:(ప్రజా గొంతుక న్యూస్) చౌటుప్పల్ పట్టణంలోని శాసనసభ్యులు కోమటిరెడ్డి రాజగోపాల్ రెడ్డి క్యాంప్ కార్యాలయంలో ఇందిరా మహిళా శక్తి చీరల పంపిణీ కార్యక్రమంలో పాల్గొని మహిళలకు ఇందిరమ్మ చీరలను పంపిణీ చేసిన మునుగోడు శాసనసభ్యులు కోమటిరెడ్డి రాజగోపాల్ రెడ్డి.మండలంలోని దామెర గ్రామంలో సాతిరి రమేష్ నూతన ఇందిరమ్మ ఇంటి గృహ ప్రవేశ కార్యక్రమంలో పాల్గొని సాతిరి రమేష్ కుటుంబ సభ్యులకు శు భాకాంక్షలు తెలిపిన శాసన సభ్యులు కోమటి రెడ్డి రాజగోపాల్ రెడ్డి.



# ఆర్ఎస్ ప్రవీణ్ గారి జన్మదిన సందర్భంగా రక్తదానం

జోగులాంబ గద్వాల జిల్లా లో జ్ఞాన యోధ డాక్టర్ ఆర్ ఎస్ ప్రవీణ్ కుమార్ సుప్రీం స్వేరో గారి పుట్టినరోజు సంద ర్భంగా గద్వాలలో బ్లడ్ డొనేషన్ క్యాంప్ ఏర్పాటు చేయడం జరిగింది.రక్తదానం చేయండి ప్రాణదానం కాపాడండి ఎంతోమంది రక్తం లేక కొన్ని సందర్భాల్లో ప్రాణం పోవడం జరుగుతుంది కావున సుప్రీం స్వేరో ఆదేశాన్ని పాటిస్తూ రక్తదాన కార్యక్రమంలో ఎంతోమంది రక్తదానం ఇవ్వడం జరిగింది.





# గురుస్వాములకు పాదపూజ

ప్రజా గొంతుక ప్రతినిధి/ దుమ్ముగూడెం: దుమ్ముగూడెం మండలంలోని లక్ష్మీనగరం గ్రామంలోని శ్రీ ధర్మశాస్త్ర పీఠం 40 మంది అయ్యప్పల ఆధ్వర్యంలో శనివారం జీరి సత్యనారాయణ, అల్లాడి వెంకటేశ్వరరావు, రాజు, కాకి భాస్కర్ గురు స్వాములకు పూలమాలలు సాల్వాలతోను సత్కరించి పాద పూజా ఘనంగా నిర్వహించారు. 2006 నుండి అయ్యప్ప స్వామి వారి దీక్ష మొదలుపెట్టి నేటి వరకు ప్రతి సంవత్సరం 40 మంది స్వాములకు అయ్యప్ప మాల వేయించి స్వామివారి దర్శన భాగ్యాన్ని కల్పించే గురుస్వాములకు పాదపూజ నిర్వహించడం జరిగింది. అనంతరం రాము స్వామి దంపతులు స్వాములకు అన్న ప్రసాదం (బిక్ష) ఏర్పాటు చేయడం జరిగింది. ఈ కార్యక్రమంలో అయ్యప్ప దీక్షపరులు, శివయ్య దీక్షాపరులు,భవాని దీక్షపరులు ,బాబా దీక్షాపరులు, వాకచర్ల బుజ్జి, లక్ష్మి దంపతులు తదితరులు పాల్గొన్నారు.



# ప్రతి విద్యార్థికి చదువుతో పాటు

## శారీరక మానసిక దృఢత్వం చాలా ముఖ్యం

రాష్ట్ర స్థాయి కోకో క్రీడల ప్రారంభోత్సవంలో ఎమ్మెల్యే రాజగోపాల్ రెడ్డి

చౌటుప్పల్:(ప్రజా గొంతుక న్యూస్) చౌటుప్పల్ మండలం పంతంగి ప్రభుత్వ ఉన్నత పాఠశాలలో పాఠశాల క్రీడా సమాఖ్య యాదాద్రి భువనగిరి జిల్లా ఆధ్వర్యంలో నిర్వహిస్తున్న 69వ పాఠశాల క్రీడా సమాఖ్య రాష్ట్ర స్థాయి కోకో క్రీడలను ఎమ్మెల్సీ శ్రీపాల్ రెడ్డి తో కలిసి జ్యోతి ప్రజ్వలన చేసి ప్రారంభించిన మునుగోడు శాసనసభ్యులు కోమటిరెడ్డి రాజగోపాల్ రెడ్డి.అనంతరం జాతీయ జెండాను ఆవిష్కరించి తెలంగాణ రాష్ట్రంలోని 10 ఉమ్మడి జిల్లాల కోకో క్రీడాకారులతో గౌరవ వందనం స్వీకరించారు. ప్రస్తుత సమాజంలో విద్యార్థుల తల్లిదండ్రులు ర్యాంకుల వేటలో పిల్లలపై విపరీతమైన మానసిక ఒత్తిడి తీసుకొస్తున్నారని క్రీడల విషయంలో ప్రోత్సాహం అందడం లేదని ఆవేదన వ్యక్తం చేశారు.తల్లిదండ్రుల ఆలోచన విధానం మారాలని ర్యాంకుల కోసమే కాకుండా క్రీడల్లో రాణించే విధంగా తమ పిల్లల్ని ప్రోత్సహించాలని సూచించారు.వయసు తో సంబంధం లేకుండా ప్రతి ఒక్కరు ఆటలు ఆడాలని తద్వారా శారీరకంగా మానసికంగా దృఢంగా తయారవుతారని అన్నారు. తద్వారా అనారోగ్యానికి గురికాకుండా మనల్ని మనమే కాపాడుకోవచ్చని తెలిపారు. కోకో క్రీడల్లో పాల్గొనే ప్రతి ఒక్క క్రీడాకారునికి అభినందనలు తెలిపారు.పంతంగి ప్రభుత్వ ఉన్నత పాఠశాలలో రాత్రిపూట క్రీడల నిర్వహణకు విద్యుత్ దీపాల అవసరం ఉన్నాయని ఎమ్మెల్యే దృష్టికి తీసుకురాగా వెంటనే ఏర్పాటు చేస్తామన్నారు.



# మల్దకల్ మండల కేంద్రం లో గల ఎంపీడీవో కార్యాలయం నందు

-గ్రామపంచాయతీలకు సంబంధించిన వార్డుల యొక్క మహిళల రిజర్వేషన్లను ఎంపీడీవో ఆంజనేయ రెడ్డి ఆధ్వర్యంలో అఖిలపక్ష సమావేశం జోగులాంబ గద్వాల జిల్లా మల్దకల్ మండలంలోని ఎంపీడీవో కార్యాల యంలో వివిధ పార్టీల మండల అధ్యక్షులు పాల్గొని లక్కీ డిప్ పద్ధతి ప్రకారం గ్రామ పంచాయతీల వార్డుల యొక్కఎస్సీ ఎస్టీ బిసి మహిళా రిజర్వే షన్లను లక్కీ డి పద్ధతి ద్వారా ఎంపిక చేయడం జరిగింది.మల్దకల్ మండల కేంద్రంలో మొత్తం 25 గ్రామ పంచాయ తీలకు గాను 242 వార్డులు కలవు ఈ వార్డులలో లక్కిడిప్ పద్ధతి ప్రకారం 106 మహిళా రిజర్వేషన్లు కాగా 53 అన్ రిజర్వ్ (జనరల్), బీసీ 33 ,ఎస్సీ 15 , ఎస్టీ 6 కేటగిరీలుగా తేలడం జరిగింది ఈ కార్యక్రమంలో వివిధ పార్టీల మండల అధ్యక్షులు ఎంపీడీవో ఆంజనేయ రెడ్డి, సూర్య ప్రకాష్ రెడ్డి సీనియర్ అసిస్టెంట్ , రెహ్మాన్ టైపిస్ట్, తిరుపతి రెడ్డి జూనియర్ అసిస్టెంట్ వివిధ గ్రామ పంచాయతీ సిబ్బంది పాల్గొన్నారు.

# తెలంగాణ నిప్పుల వాగై ఉప్పొంగిన డాక్టర్ అందెశ్రీ



ప్రజాగొంతుక ప్రతినిధి/జనగామ,నవంబర్ 23:తెలంగాణ రాష్ట్ర సాధనోద్యమంలో కలం గళంతో ప్రజల్లో చైతన్యం రగిలించిన తెలంగాణ నిప్పుల వాగై ఉప్పొంగిన లోక కవి డాక్టర్ అందెశ్రీ అని పలువురు కవులు,కళాకారులు అన్నారు.ఆదివారం పట్టణంలోని గబ్బెట గోపాల్ రెడ్డి భవన్ లొ తెలంగాణ రచయితల వేదిక జనగామ జిల్లా కమిటీ ఆధ్వర్యంలో డాక్టర్ అందెశ్రీ సంతాప సభ నిర్వహించారు.ఈ కార్యక్రమానికి తెలంగాణ రచయితల వేదిక రాష్ట్ర కార్యదర్శి జోగు అంజయ్య అద్యక్షత వహించారు.తొలుత అందెశ్రీకి ఘనంగా నివాళులు అర్పించారు.ఈ సందర్భంగా పలువురు మాట్లాడుతూ పశువుల కాపరి నుండి జీవితాన్ని ప్రారంభించి స్వయంకృషితో కలాన్ని చేతబట్టి గళాన్ని విప్పిన గొప్ప వాగ్గేయకారుడు అందెశ్రీ అని కొనియాడారు.ప్రభుత్వం గుర్తించే స్దాయికి ఎదిగి తెలంగాణ రాష్ట్ర గీతాన్ని అందించిన మహానుభావుడు అందెశ్రీ మరణం సాహితి ప్రపంచానికి తీరని లోటని అన్నారు.అందెశ్రీ మూలాలు జనగామ ప్రాంతం రేబర్తి గ్రామంలో ఉన్నాయని అన్నారు.అందెశ్రీ భౌతికంగా మన మధ్య లేకున్న ఆయన విడిచి వెల్లిన ఆశయం మనముందు ఉందని అన్నారు.ఈ కార్యక్రమంలో తెలంగాణ సాహితి సాంబరాజు యాదగిరి,కవులు కళాకారుల ఐక్యవేదిక, జి.వై.గిరి ఫౌండేషన్ జి.కృష్ణ, జనగామ రచయితల సంఘం నక్క సురేష్,కవి హృదయం సాహిత్య వేదిక పెట్లోజు సోమేశ్వరాచారి,అభినందన కల్చరల్ సొసైటీ అయిలా సోమనర్సింహచారి,పోతన సాహిత్య వేదిక మాన్యపు భుజేందర్,కవులు కొలిపాక బాలయ్య,మసురం రాజేంద్రప్రసాద్,వసంత,అంకాల సోమయ్య,కానుగంటి వెంకటేశం,చీటూరు నర్సింహులు,గాదరి సుధాకర్, గూటం రమేష్,చాపల మహేందర్,మామిండ్ల అంజయ్య తదితరులు పాల్గొన్నారు.




# సురక్షిత ప్రయాణమే పుట్టినరోజుసందేశం:శిశిర

ఉప్పల్ ప్రజా గొంతుక ప్రతినిధి సాధారణంగా పుట్టినరోజు అనంగానే కేక్ కట్ చేసి చాక్లెట్లు బిస్కెట్లు పంపడం మాత్రమే చూస్తున్నాం కానీ వాటన్నిటికీ విరుద్ధంగా శిశిర బాలిక తన పుట్టినరోజు సందర్భంగా బహుమతి తో తనకున్న వ్యక్తిగత, సామాజిక బాధ్యతను తల్లిదండ్రులపై తనకున్న గొప్పప్రేమను చాటుకుంది.చిన్నారి ఇడపాక సిశిరా జన్మ దినం పురస్కరించుకొని శిశిర అమ్మకు చేతి గడియారం,నాన్నకు హెల్మెట్ ను బహుమతిగా అందించి అందరి మనసులను దోచుకుంది. తను ఎంతో పొదుపు చేసి దాచుకున్న డబ్బుతో కొనుగోలు చేసిన ఈ హెల్మెట్ ను నాన్న భద్రత కోసం ప్రేమతో అందించడం ద్వారా మిగతా తల్లిదండ్రులు పిల్లలకు బంధువులకు బంధువుల పిల్లలకు ఆదర్శంగా నిలిచింది.చిన్న వయసులోనే ఎంతో మెచ్యూరిటీతో బాధ్యతాయుతమైన ఆలోచన చూపిన సిశిరా ను వారి తల్లిదండ్రులు ఇడపాక సునీత, సురేష్ అభినందించారు. శిశిర తల్లిదండ్రులు మాట్లాడుతూ రానున్న రోజుల్లో మా శిశిర ఇంకా ఎన్నో బాధ్యతమైన పనులు చేసి అందరికీ ఆదర్శంగా నిలవాలని అన్నారు. ఇంకా శిశిర పుట్టినరోజు సందర్భంగా బంధువులు, స్నేహితులు, శ్రేయోభిలాషులు హృదయపూర్వక జన్మదిన శుభాకాంక్షలు తెలియజేశారు.



# శ్రీ సిద్ధిరామలింగేశ్వరస్వామిమండప నిర్మాణానికి రూ.50 వేల సాయం

మాజీ సర్పంచ్ నవీన్ కుమార్, మాజీ ఎంపీటీసీ మల్లేష్ యాదవ్ అందజేత షాద్ నగర్ నవంబర్ 23(ప్రజా గొంతుక) కేశంపేట మండలం కొత్తపేట గ్రామానికి చెందిన ముదాద్‌పురంలోని శ్రీశ్రీశ్రీ సిద్ధి రామలింగేశ్వర స్వామి ఆలయ మండప నిర్మాణ పనులు వేగంగా సాగుతున్నాయి. ఈ పవిత్ర కార్యానికి చేయూతనిస్తూ కొత్తపేట మాజీ సర్పంచ్ కామ్లెకార్ నవీన్ కుమార్, మాజీ ఎంపీటీసీ మల్లేష్ యాదవ్ రూ.50,000 ఆర్థిక సహాయం అందించారు.దేవాలయ కమిటీ సభ్యులు, గ్రామ పెద్దల సమక్షంలో ఈ మొత్తాన్ని ఆలయ నిర్మాణ నిధికి జమ చేశారు. ఈ సందర్భంగా ఆలయ కమిటీ సభ్యులు రొయ్యల అంజయ్య, సాయిలు, జంగయ్య, అంజయ్యలు దాతలను క్షీరాభిషేకం చేసి సత్కారించారు.కార్యక్రమంలో మాజీ మండల కో-ఆప్షన్ సభ్యుడు జమాల్ ఖాన్, మాజీ వార్డు మెంబర్ జగన్ రెడ్డి, బారాస గ్రామ కమిటీ అధ్యక్షుడు గణేష్ గౌడ్, దేవాలయ కమిటీ సభ్యులు, గ్రామ నాయకులు రాజు, కృష్ణ, భాను, గణేష్, నరేందర్, శ్రీను, యాదయ్య, నరేష్ తదితరులు పాల్గొన్నారు."స్వామివారి ఆశీస్సులతో గ్రామంలో అభివృద్ధి, శాంతి నెలకొనాలని ఆకాంక్షిస్తూ ఈ చిన్న సహాయం చేశాం" అని దాతలు నవీన్ కుమార్, మల్లేష్ యాదవ్ తెలిపారు. ఆలయ కమిటీ సభ్యులు ఈ ఉదారతకు కృతజ్ఞతలు తెలిపారు.

# మహిళాభివృద్ధికి పెద్దపీట వేసిన ప్రజా ప్రభుత్వమిది ఎమ్మెల్యే రోహిత్ రావు





ప్రజాగొంతుక (మెదక్ ప్రతినిధి నవంబర్ 23) మెదక్ నియోజకవర్గ వ్యాప్తంగా పాపన్నపేట, మెదక్ మండలం పాతూరు, రామాయంపేట పరిధిలో ఇందిరమ్మ చీరల పంపిణీ కార్యక్రమంలో పాల్గొన్న ఎమ్మెల్యే మైనంపల్లి రోహిత్ రావుమెదక్ నియోజకవర్గ వ్యాప్తంగా అట్టహాసంగా ఇందిరమ్మ చీరల పంపిణీ.మెదక్ నియోజకవర్గ శాసనసభ్యులు మైనంపల్లి రోహిత్ రావు,మహిళాభివృద్ధికి పెద్దపీట వేసిన ప్రజా ప్రభుత్వం కాంగ్రెస్ ప్రభుత్వమనికోటి మంది మహిళలను కోటీశ్వరులు చేయడమే ప్రభుత్వ లక్ష్యంగా ముందుకు పోతున్నామని మెదక్ నియోజకవర్గ శాసనసభ్యులు మైనంపల్లి రోహిత్ రావు తెలిపారు.పాపన్నపేట మండల కేంద్రం, మెదక్ మండలం పాతూరులో, రామాయణపేటలో సంబంధిత అధికారులు ప్రజాప్రతినిధులతో కలిసి. ఎమ్మెల్యే మహిళలకు చీరలు పంపిణీ చేశారు.ఈ సందర్భంగా ఎమ్మెల్యే మైనంపల్లి రోహిత్ రావు మాట్లాడుతూ మహిళలకు ఆర్థిక చేయూతనిస్తూ వారిని ఉన్నత స్థానంలో నిలుపుతామని. మహిళా సంఘాలు నిర్ణయించిన మోడల్ చీరలను పంపిణీకి ఎంపిక చేశామని తెలిపారు.మహిళల ఆత్మగౌరవమే తమకు ప్రధానమని చెప్పారు. కోటి మంది మహిళలను కోటీశ్వరులు చేయాలని లక్ష్యంగా ముందుకు పోతున్నామన్నారు. గ్రామ, మండల సమాఖ్య బాధ్యులు చీరల పంపిణీ బాధ్యతను తీసుకొని ప్రతి మహిళకూ చీరలు అందేలా చూడాలని అన్నారు మహిళలు ఐక్యంగా ఉండాలనే సందేశంతో చీరలు పంపిణీ చేస్తున్నట్లు తెలిపారు. మహిళలకు ఎటువంటి సమస్యలున్నా పరిష్కరించేందుకు ప్రభుత్వం సానుకూలంగా ఉందని అన్నారు. మహిళలు ఆర్థిక అభివృద్ధి సాధించాలనే ఉద్దేశంతో వడ్డీ లేని రుణాలకు సంబంధించిన వడ్డీని బ్యాంకులకు ప్రభుత్వం చెల్లించిందని తెలిపారు. రైస్ మిల్లులు, సోలార్ ప్లాంట్లు, క్యాంటీన్లు, పెట్రోల్ బంకుల ఏర్పాటు, బస్సుల కొనుగోలు వంటి వ్యాపారంలో మహిళా సంఘాలకు ప్రభుత్వం తోడ్పాటునిస్తూ వారిని ఆర్థికంగా అభివృద్ధి చెందేలా చూస్తోందని అన్నారు. రైతులు పండించిన వరిని బోనస్ ఇచ్చి మరి కొనుగోలు చేసి ఇతర రాష్ట్రాలకు ఎగుమతి చేయకుండా ఇక్కడే బియ్యం చేసి పౌరసరఫరాల శాఖ చౌక ధర దుకాణాల ద్వారా నిరుపేదలకు ఒకరికి 6 కిలోల చొప్పున ఉచితంగా సన్నబియ్యాన్ని పంపిణీ చేస్తున్నామని, ఈ ఘనత ప్రజా ప్రభుత్వాని కే దక్కుతుందన్నారుఈ కార్యక్రమంలో జిల్లా అధికారులు తదితరులు పాల్గొన్నారు.




# కేంద్ర ప్రభుత్వం రైతాంగానికి ఇచ్చిన హామీలను అమలు చేయాలి

నవంబర్ 26న జరిగే ర్యాలీని జయప్రదం చేయండి. ప్రజా గొంతుక న్యూస్, (నవంబర్ 23)సూర్యాపేట: కేంద్ర ప్రభుత్వం రైతాంగానికి ఇచ్చిన రాతపూర్వక హామీలను అమలు చేయాలని డిమాండ్ చేస్తూ సంయుక్త కిసాన్ మోర్చా కేంద్ర కమిటీ ఇచ్చిన పిలుపులో భాగంగానవంబర్ 26న సూర్యాపేట జిల్లా కేంద్రంలో జరిగే ర్యాలీని విజయవంతం చేయాలని సంయుక్త కిసాన్ మోర్చా (ఎస్ కే యం ) జిల్లా కన్వీనర్ లు మల్లు నాగార్జున రెడ్డి, మండారి డేవిడ్ కుమార్, వరికుప్పల వెంకన్న లు పిలుపునిచ్చారు. ఆదివారం సూర్యాపేట జిల్లా కేంద్రంలోని మల్లు వెంకట నరసింహారెడ్డి భవన్ లో జరిగిన సంయుక్త కిసాన్ మోర్చా (ఎస్ కే యం ) సమావేశంలో వారు మాట్లాడుతూ కేంద్ర ప్రభుత్వం కనీస మద్దతు ధర చట్టం చేయాలని డిమాండ్ చేశారు. రైతులు, వ్యవసాయ కార్మికులకు సమగ్ర రుణమాఫీ పథకాన్ని ప్రకటించాలని కోరారు. విద్యుత్, ప్రభుత్వ రంగ సంస్థల ప్రైవేటీకరణ ఆపాలని కోరారు. స్మార్ట్ మీటర్లు పెట్టవద్దన్నారు. విద్యుత్ బిల్లును రద్దు చేయాలన్నారు. గృహానికి 300 యూనిట్ల వరకు ఉచితంగా విద్యుత్ అందించాలన్నారు. అమెరికా 50 శాతం సుంకాన్ని విధించడానికిఉపసంహరించుకోవాలన్నారు. పత్తి, పాడి పరిశ్రమల లో స్వేచ్ఛ వాణిజ్యం వద్దన్నారు. ఉపాధి హామీ పథకానికి బడ్జెట్ లో అధిక నిధులు కేటాయించి ప్రతి కుటుంబానికి 200 రోజులు పని కల్పించి, రోజు కూలి 700 రూపాయలు ఇవ్వాలన్నారు. కేంద్ర ప్రభుత్వం అమలు చేస్తామని ప్రకటించిన లేబర్ కోడ్ ల ను వెంటనేఉపసంహరించుకోవాలన్నారు. నవంబర్ 26న కేంద్ర ప్రభుత్వ విధానాలను వ్యతిరేకిస్తూ కు డ కుడ రోడ్డులోని బాలాజీ రైస్ మిల్ నుండి భారీ స్కూటర్ ర్యాలీ నిర్వహిస్తామన్నారు. ఈ నిరసన కార్యక్రమంలో రైతులు, వ్యవసాయ కార్మికులు, కార్మికులు అధిక సంఖ్యలో పాల్గొని విజయవంతం చేయాలని పిలుపునిచ్చారు. ఈ సమావేశంలో ఎస్ కే యం జిల్లా కన్వీనర్ లు మట్టి పెల్లి సైదులు, నల్లడ మాధవరెడ్డి, నాయకులు బూర వెంకటేశ్వర్లు, కందాల శంకర్ రెడ్డి, కొలిశెట్టి యాదగిరిరావు, కోట గోపి, కునుకుంట్ల సైదులు, ఖమ్మం పాటి రాము తదితరులు పాల్గొన్నారు.

# గ్రామ పాలన అధికారుల కమిటీ రాష్ట్ర ఉపాధ్యక్షులుగా లచ్చిమల్ల నరసింహారావు ఏకగ్రీవ ఎన్నిక






ప్రజా గొంతుక న్యూస్ హుజూర్ నగర్ సూర్యాపేట జిల్లా హుజూర్ నగర్ పట్టణంలోని మాధవరాయిని గూడెం కు చెందిన లచ్చిమల్ల నరసింహారావు ఆదివారం హైదరాబాదులో జరిగినగ్రామ పాలన అధికారుల నూతన కమిటీ నందు తెలంగాణ రాష్ట్ర ఉపాధ్యక్షులుగా ఏకగ్రీవంగా ఎన్నికయ్యారు. నూతనకల్ మండలం ఎడవల్లి గ్రామ పాలన అధికారిగా ప్రస్తుతం విధులు నిర్వహిస్తున్నాడు ఈ సందర్భంగా సూర్యాపేట జిల్లా జిపిఓ లు ఆయనకు అభినందనలు తెలియజేశారు ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ జిపిఓల సమస్యల పరిష్కారం కోసం నిరంతరం పోరాడుతామని ప్రజలకు నాణ్యమైన సేవలు అందేలా కృషి చేస్తామన్నారు. తనపై నమ్మకంతో తన నియామకానికి సహకరించిన జిపిఓలకు కృతజ్ఞతలు తెలియజేశారు.



# పోలీస్ శాఖ ఆధ్వర్యంలో సామాజిక సమస్యలపై కళాజాత ప్రదర్శన

ప్రజలకు చట్టాలపై అవగాహన కల్పించిన సీఐ సత్యనారాయణప్రజాగొంతుక /కేసముద్రం/ నవంబర్/ 23 కేసముద్రం పోలీస్ శాఖ ఆధ్వర్యంలో వెంకటగిరి గ్రామంలో మూఢనమ్మకాలు, మహిళలపై అత్యాచారాలు, వేధింపులు, డయల్ 100, బాణామతి తదితర అంశాలపై కళాజాత బృందం అవగాహన కల్పించింది. ఈ సందర్భంగా సిఐ సత్యనారాయణ మాట్లాడుతూ... సైబర్ నేరాలు, ఈవిటీజింగ్, గంజాయి, ఆన్లైన్ గేమింగ్, సీసీ కెమెరాల ప్రాధాన్యత, మహిళలు చిన్నారుల రక్షణ, సంబంధిత చట్టాలపై ప్రజలకు అవగాహన కల్పించారు. మండలంలో ఎలాంటి అవాంఛనీయ సంఘటనలు చోటు చేసుకోకుండా ఎప్పటికప్పుడు తగు జాగ్రత్తలు తీసుకుంటున్నామని, అపరిచిత అనుమానిత వ్యక్తులు కనిపిస్తే డయల్ 100 కు కాల్ చేయాలని సీఐ సూచించారు. అనంతరం కళాజాత బృందం తమ ప్రదర్శనల ద్వారా ప్రజలకు చట్టాలపై అవగాహన కల్పించారు. ఈ కార్యక్రమంలో ఎస్సై నరేష్, కళాజాత బృందం సతీష్, తిరుపతి, పృథ్వీరాజ్, మంద ప్రవీణ్ తదితరులు పాల్గొన్నారు....



# స్థానిక ఎన్నికలలో దివ్యాంగులకు అవకాశం కల్పించాలి

ఎన్పిఆర్డి జాతీయ అధ్యక్షులు తుడుం రాజేందర్ ప్రజా గొంతుక ప్రతినిధి / శాయంపేట (నవంబర్ 23) :హనుమకొండ జిల్లా శాయంపేట మండలం పత్తిపాక గ్రామంలో ప్రస్తుతం తెలంగాణలో 5% ఉన్న వికలాంగులకు ప్రస్తుత జరగబోయే స్థానిక సంస్థల ఎన్నికల్లో ప్రాతినిధ్యం కల్పించాలని ఎన్ పి ఆర్ డి అధ్యక్షులు తుడుం రాజేందర్ రాష్ట్ర ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు ఆదివారం తన స్వంత గ్రామమైన పత్తిపాకలో విలేకరులతో సమావేశంలో రాజేందర్ మాట్లాడుతూ స్థానిక సంస్థల ఎన్నికల ప్రక్రియ జోరందుకున్నా తరుణంలో స్థానిక సంస్థల్లో వికలాంగులకు అవకాశం కల్పించాలని, వికలాంగులు అడుగుతున్నవి ప్రత్యేక రిజర్వేషన్‌లు కావని , ప్రభుత్వంపై ఏలాంటి ఆర్థికభారం పడదని వికలాంగులకు ఈ ఎన్నికలలోనే ప్రాతినిధ్యం కల్పించెవిధంగా ముఖ్యమంత్రి రేవంత్‌రెడ్డి ప్రకటన చేయాలని విజ్ఞప్తి చేశారు.ఇప్పటికే పలురాష్ట్రాలు చత్తీష్‌ఘడ్, రాజస్థాన్, తమిళనాడులో స్థానిక సంస్థల్లో వికలాంగులకు నామినేటెడ్ సభ్యులుగా ప్రాతినిధ్యం కల్పింస్తున్నారని తెలిపారు. జాతీయ కాంగ్రెస్ పార్టీ సైతం మ్యానిపెస్టోలో హామి ఇచ్చింనందున స్థానిక సంస్థల్లో వికలాంగులకు ప్రాతినిధ్యం కల్పిస్తే రాష్ట్ర ప్రభుత్వాన్ని రాహుల్‌గాంధీ సైతం అభినందిస్తారని తెలిపారు. ప్రభుత్వం వికలాంగుల పట్ల చాలా సానుకూలంగా ఉందని ప్రజాపాలన ప్రారంభమే వికలాంగులతో ముఖ్యమంత్రి రేవంత్‌రెడ్డి మొదలుపెట్టారని ,ఇప్పటికే వారి దృష్టికి కూడా తీసుకెళ్లామని రాష్ట్ర మంత్రులందరి దృష్టికి స్థానిక సంస్థల్లో వికలాంగులకు ప్రాతినిధ్యం కల్పించాలని విషయాన్ని తీసుకెళ్లడం జరిగిందని , పార్టీపెద్దలు, రాష్ట్ర మంత్రులందరరూ సానూకూలంగా ఉన్నందన పంచాయితీ రాజ్ శాఖ మంత్రి సీతక్క,వికలాంగుల సంక్షేమ శాఖ మంత్రి అండ్లూరి లక్ష్మణ్‌కుమార్ లు వికలాంగుల కార్పేరేషన్ చైర్మన్ ముత్తినేని వీరయ్య ప్రత్యేక చొరవతీసుకుని కృషిచేయాలని కోరారు.ఈ కార్యక్రమంలో ఎన్ పి ఆర్ డి రాష్ట్ర అధ్యక్షులు దైనంపల్లి మల్లికార్జున్ రాష్ట్ర వర్కింగ్ ప్రెసిడెంట్ లాసాని నర్సింగరావు ,రాష్ట్ర ప్రధాన కార్యదర్శి బెస్త యాదగిరి, వరంగల్ జిల్లా అధ్యక్షులు అడ్డరాజు , హనుమకొండ జిల్లా అధ్యక్షులు సుధమల్ల ప్రశాంత్ లు పాల్గొన్నారు.



# ఆడబిడ్డలకు పుట్టింటి కానుకగా ఇందిరమ్మ చీరల పంపిణీఎమ్మెల్యేపాయంవెంకటేశ్వర్లు

భద్రాద్రి కొత్తగూడెం జిల్లాఅశ్వాపురం మండలం ప్రజా గొంతుక న్యూస్ నవంబర్/23అశ్వాపురం మండల కేంద్రంలో దోసపాటి వారి కళ్యాణ మండపంలో ఏర్పాటు చేసిన ఇందిరా గాంధీ జయంతి సందర్భంగా చీరల పంపిణీ కార్యక్రమంలో భాగంగా ఆడబిడ్డలకు పుట్టింటి కానుక గా ఇందిరమ్మ చీరల పంపిణీ కార్యక్రమంలో పాల్గొన్న పినపాక శాసనసభ్యులు పాయం వెంకటేశ్వర్లు ఈ కార్యక్రమాన్ని ఉద్దేశించి ఎమ్మెల్యే మాట్లాడుతూ మహిళల గౌరవం, వారి శ్రేయస్సును దృష్టిలో ఉంచుకొని ప్రభుత్వం ఈ మహత్తర సంక్షేమ పథకాన్ని ప్రారంభించిందని తెలిపారు. పంపిణీ కార్యక్రమాన్ని దశలవారీగా నిర్వహిస్తున్నట్లు పేర్కొన్నారు. గ్రామీణ ప్రాంతాల్లో నవంబర్ 19 నుంచి డిసెంబర్ 9 వరకూ మొదటి దశ, పట్టణ ప్రాంతాల్లో మార్చి 1 నుంచి 9 వరకూ రెండో దశగా అమలు చేయాలని స్పష్టం చేశారు. తెలంగాణ రాష్ట్ర ముఖ్యమంత్రి వర్యులు గౌరవ ఎనుముల రేవంత్ రెడ్డి ఆదేశాల మేరకు, ప్రతి నియోజకవర్గానికి సబ్ కలెక్టర్ లేదా ఆర్‌డిఓ స్థాయి అధికారిని ప్రత్యేక పర్యవేక్షకులుగా ఉంటారని ఈ సందర్భంగా తెలియపరిచారు. ఆడబిడ్డలకు సారె, చీర పెట్టడం అనేది తెలంగాణ సంప్రదాయం. అందుకే ఆడబిడ్డలకు ఇందిరమ్మ చీరలు పంచాలని రాష్ట్ర ప్రభుత్వం నిర్ణయించింది. నియోజకవర్గాల్లోని అన్ని మండల కమహిళలకు ఆర్టీసీ బస్సులో ఉచిత ప్రయాణం కల్పించడమే కాదు వాటికి మహిళలను యజమానులను చేశాం. స్కూల్స్‌లో యూనిఫాం కుట్టే కుట్టుపని బాధ్యతను మహిళా సంఘాలకే అప్పగించాం. కోటి మంది మహిళలలను కోటీశ్వరులను చేసే లక్ష్యంతో ప్రభుత్వం ముందుకెళ్తోంది అని ఈ సందర్భంగా తెలియపరచిన పినపాక శాసనసభ్యులు పాయం వెంకటేశ్వర్లు ఈ కార్యక్రమంలో ఏడిఓ తాతారావు గారు, ఎంపీఓ ముత్యాలరావు , ఏపీఎం జ్యోతి , స్పెషల్ ఆఫీసర్న

# ఇందిరమ్మ చీరల పంపిణీ కార్యక్రమాన్ని ప్రారంభించిన ఎమ్మెల్యే గండ్ర సత్యనారాయణ రావు





ప్రజా గొంతుక ప్రతినిధి / శాయంపేట(నవంబర్ 23) :హనుమకొండ జిల్లా శాయంపేట మండలంలో మహిళల ఆత్మగౌరవాన్ని నిలిపేలా సీఎం రేవంత్ రెడ్డి ప్రజా ప్రభుత్వం నాణ్యమైన ఇందిరమ్మ చీరల పంపిణీకి శ్రీకారం ఎమ్మెల్యే గండ్ర సత్యనారాయణ రావు అన్నారు ఆదివారం మండల కేంద్రంలో హన్మకొండ జిల్లా గ్రామీణ అభివృద్ధి సంస్థ వారి ఆధ్వర్యంలో ఏర్పాటు చేసిన ఇందిరమ్మ చీరల పంపిణీ కార్యక్రమానికి ముఖ్య అతిథిగా ఎమ్మెల్యే గండ్ర సత్యనారాయణ రావు హాజరై, ఇందిరా మహిళా శక్తి చీరల పంపిణీ కార్యక్రమాన్ని అట్టహాసంగా ప్రారంభించారు. అనంతరం అక్కడ ఏర్పాటు చేసిన సభలో ఎమ్మెల్యే మాట్లాడారు. మహిళల అభ్యున్నతికి సీఎం రేవంత్ రెడ్డి ప్రజా ప్రభుత్వం ఎనలేని ప్రాధాన్యత ఇస్తోందన్నారు. కోటి మంది మహిళలను కోటీశ్వరులను చేయాలనే ధృడ సంకల్పంతో అనేక కార్యక్రమాలు అమలు చేస్తోందని ఈ సందర్భంగా ఎమ్మెల్యే గుర్తు చేశారు. ఎలాంటి విమర్శలకు ఆస్కారం లేకుండా, తప్పిదాలు, లోటుపాట్లకు తావులేకుండా ప్రతీ మహిళకు ఇందిరమ్మ చీరలు పంపిణీ అయ్యేలా పారదర్శకంగా, ప్రణాళికాబద్దంగా కృషి చేయాలని అధికారులకు ఎమ్మెల్యే సూచించారు. ఆడబిడ్డలకు చీర, సారె పెట్టడం మన సంప్రదాయమని అన్నారు. మహిళలకు ఆర్టీసీ బస్సులో ఉచిత ప్రయాణం, అద్దె బస్సులకు వారిని యజమానులను చేశామని అన్నారు. స్కూల్స్ యూనిఫాం లు కుట్టే బాధ్యతను కూడా మహిళా సంఘాలకే అప్పగించామని అన్నారు. రాష్ట్రంలో మహిళా సంఘాలు ఉత్పత్తి చేస్తున్న వస్తువులను ఆన్‌లైన్ మార్కెటింగ్ కోసం అమెజాన్‌తో కూడా సంప్రదింపులు చేస్తున్నట్లు తెలిపారు. వరి ధాన్యం కొనుగోళ్లలో కూడా మహిళలకే అధిక ప్రాధాన్యత ఇస్తున్నట్లు ఎమ్మెల్యే చెప్పారు. కుటుంబ అభ్యున్నతిలో మహిళలే కీలకమని, భవిష్యత్ తరాల బాగు కోసం పిల్లలను చక్కగా చదివించాలని ఎమ్మెల్యే హితువు పలికారు. సీఎంఆర్ఎఫ్ చెక్కులను పంపిణీ చేసిన ఎమ్మెల్యే.. ఇందిరమ్మ చీరల పంపిణీ కార్యక్రమం అనంతరం మండలంలోని వివిధ గ్రామాలకు చెందిన మొత్తం 18 మంది సీఎం రిలీఫ్ ఫండ్ లబ్దిదారులకు రూ.5,23,000 విలువైన చెక్కులను ఎమ్మెల్యే గండ్ర సత్యనారాయణ రావు చేతుల మీదుగా అందజేశారు. ఈ కార్యక్రమంలో స్థానిక ప్రజా ప్రతినిధులు, వివిధ శాఖల అధికారులు, కాంగ్రెస్ నేతలు, మహిళలు పెద్ద సంఖ్యలో పాల్గొన్నారు.

RNI:TGTEL/25/A1032
ప్రత్యక్ష
ప్రజా గొంతుక
తెలుగు దినపత్రిక
ఎడిటర్: గుండ రాజు    చీఫ్ ఎడిటర్: చింతల మధుకృష్ణ
సోమవారం24నవంబర్2025





# బాధిత కుటుంబాలను పరామర్శించిన పగడాల కాళీప్రసాద్

ప్రజా గొంతుక ప్రతినిధి/ఆత్మకూర్(నవంబర్ 23) :హనుమకొండ జిల్లా ఆత్మకూర్ మండలం కేంద్రానికి చెందిన తక్కలపెల్లి సూరమ్మ మరియు దోనపాటి విజయ శివాజీ రెడ్డి మరియు కామారం గ్రామానికి చెందిన బూర సాంబయ్య గౌడ్ తిప్పని ప్రమీల లు ఇటీవల అనారోగ్య కారణాలతో మృతిచెందగా విషయం తెలుసుకొన్న బిజెపి రాష్ట్ర నాయకులు పరకాల నియోజకవర్గ కంటెస్టెడ్ ఎమ్మెల్యే పగడాల కాళీ ప్రసాద్ రావు వారి కుటుంబ సభ్యులను పరామర్శించి,మృతికి సంబంధించిన కారణాలు తెలుసుకొని వారి కుటుంబసభ్యులకు సంతాపం తెలియజేసి ఆర్థిక సహాయం అందజేశారు ఈ కార్యక్రమంలో బిజెపి మండల అధ్యక్షులు ఉప్పుగల్ల శ్రీకాంత్ రెడ్డి గీసుకొండ అధ్యక్షులు కొంగర రవికుమార్ ,మాజీ అధ్యక్షులు ఇర్సడ్ల సదానందం,మండల ప్రధాన కార్యదర్శి, బయ్యా పైడిబీజేవైఎం అధ్యక్షులుపోరెడ్డి, ప్రదీప్ రెడ్డి, స్థానిక సంస్థల మండల కన్వీనర్ భయ్యా రాజు, తిప్పని రాంబాబు పిట్టల స్వామి, సానబోయిన రాకేష్, బూర దశరథం, రేమిడి కార్తీక్ రెడ్డి, బలభద్ర కైలాసపతి,టెంకురాల రామారావు తదితరులు పాల్గొన్నారు.

# మహిళా సంక్షేమమే కాంగ్రెస్ ప్రభుత్వ ధ్యేయం



ప్రజా గొంతుక ప్రతినిధి/దుమ్ముగూడెం: మహిళా సంక్షేమమే కాంగ్రెస్ ప్రభుత్వ లక్ష్యమని ఇందులో భాగంగానే ఇందిరా మహిళా శక్తి పథకం పేరిట కాంగ్రెస్ ప్రభుత్వం మహిళలకు ఇందిరమ్మ చీరల పంపిణీ కార్యక్రమాన్ని చేపట్టిందని భద్రాచలం ఎమ్మెల్యే తెల్లం వెంకట్రావు అన్నారు. ఆదివారం దుమ్ముగూడెం మండలం బండిరేవు గ్రామంలో రాష్ట్ర ప్రభుత్వం ఎంతో ప్రతిష్టాత్మకంగా గ్రామీణ పేదరిక నిర్మూలన సంస్థ ఆధ్వర్యంలో ఏర్పాటుచేసిన ఇందిరా మహిళా శక్తి పథకాన్ని ప్రారంభించి, మహిళలకు ఇందిరమ్మ చీరలను పంపిణీ చేశారు. ఈ కార్యక్రమంలో భద్రాచలం వ్యవసాయ మార్కెట్ కమిటీ చైర్మన్ తెల్లం సీతమ్మ, దుమ్ముగూడెం మాజీ జడ్పిటిసి అన్నే సత్యనారాయణ మూర్తి( సత్యాలు) కాంగ్రెస్ పార్టీ దుమ్ముగూడెం మండల అధ్యక్షులు లంక శ్రీనివాసరావు (అబ్బులు) మాజీ సర్పంచ్ లు కుంజా శ్రీనివాసరావు, మట్టా శివాజీ, తెల్లం వరలక్ష్మి,కాంగ్రెస్ పార్టీ మండల నాయకులు, కోడి చంటి, గద్దం బాలాజీ, తెల్లం హరికృష్ణ, బొల్లిశేఖర్, కొమ్ము రంజిత్ కుమార్, తోట రమేష్, పోడియం సుబ్బారావు, కొండపల్లి నరేంద్ర, జెట్టి రామకృష్ణ, బర్ల నాగేశ్వరరావు తదితరులు పాల్గొన్నారు.

# ఘనంగా తాడోజు వరప్రసాద్జన్మదినవేడుకలు



ప్రజా గొంతుక న్యూస్, (నవంబర్ 23)సూర్యాపేట: జిల్లా కేంద్రంలో ఆరాధ్య ఫౌండేషన్ చైర్మన్ తాడోజు వరప్రసాద్ జన్మదిన వేడుకలు ఆదివారం ఆరాధ్య ఫౌండేషన్ జిల్లా అధికార ప్రతినిధి శ్రీధర్ ఆధ్వర్యంలో కేక్ కట్ చేసి ఘనంగా నిర్వహించారు. గత 15 సంవత్సరాల నుంచి ప్రతినెల దాదాపు 3 లక్షల రూపాయలు ఖర్చు పెడుతూ లండన్ లో ఉద్యోగం చేస్తున్న ఆరాధ్య ఫౌండేషన్ చైర్మన్ తాడోజు వరప్రసాద్ కు ఫౌండేషన్ సూర్యాపేట జిల్లా తరఫున జన్మదిన శుభాకాంక్షలు తెలిపారు. వేలాది మంది కి అనాధలకు, ఆర్తులకు , అనేక సేవా కార్యక్రమాలు కల్పిస్తూ దాదాపు రెండు కోట్ల రూపాయలు కేటాయించి, ఇన్సూరెన్స్ చేయించి వారి జీవితాల్లో వెలుగులు నింపుతున్న డాక్టర్ తాడోజు వాణి శ్రీకాంత్ రాజు కుమారుడు తాడోజు వరప్రసాద్ కి సూర్యాపేట టీం తరఫున శుభాకాంక్షలు తెలిపారు. కార్యక్రమంలో ఆరాధ్య ఫౌండేషన్ కమిటీ సభ్యులు పిడమర్తి లింగయ్య , మాజీ సర్పంచ్ దార శ్రీనివాస్, దువ్వ గిరి , శరత్ ,శంకర్, శ్రీనివాస్, శేఖర్ రెడ్డి ,సయ్యద్ , సోమేశ్, లకపాక కృష్ణ, మంద కమలాకర్, పాల్గొన్నారు.



# ఇందిరమ్మ చీరలను పంపిణీ చేసిన డ్వాక్రా సంఘాల మహిళలు

భద్రాద్రి కొత్తగూడెం జిల్లా అశ్వాపురం మండలం ప్రజా గొంతుక న్యూస్ నవంబర్/ 23తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం ప్రతిష్టాత్మకంగా చేపట్టినటువంటి ఇందిరమ్మ చీరల పంపిణీ కార్యక్రమాన్ని మొండికుంట మాజీ ఎంపిటిసి కమటం నరేష్. గ్రామం లో ఈరోజు నా డ్వాక్రా మహిళా సంఘాల ఆద్వర్యంలో లో లబ్దిదారులకు పంపిణీ చేశారు. ఈ కార్యక్రమంలో లో డ్వాక్రా సంఘాల మహిళలు రాధారెడ్డి,శోభా, సురకంటి అరుణ,మర్రి విజయ , శెట్టి హైమా,మంగి విజయ కాంగ్రెస్ కందిమల్ల రామ్ రెడ్డి. కొప్పుల శ్రీనివాసరెడ్డి. కులసాని రాంరెడ్డి. రావిడి సమిరెడ్డి. పర్వత నరేష్. నాయకులు తదితరులు పాల్గొన్నారు



# ఉచిత వైద్య శిబిరాలను ప్రతి ఒక్కరు సద్వినియోగం చేసుకోవాలి : ఎమ్మెల్యే గాంధీ

శేరిలింగంపల్లి ప్రతినిధి, నవంబర్ 23 (ప్రజాగొంతుక) : మియాపూర్ డివిజన్ పరిధిలోని లక్ష్మీ నగర్ కాలనీలో సీనియర్ నాయకులు డీఎస్ఆర్ కె ప్రసాద్ ఆధ్వర్యంలో, మెడికవర్ ఆసుపత్రి వారి సౌజన్యంతో ఏర్పాటు చేసిన ఉచిత మెగా వైద్య శిబిరంను కార్పొరేటర్ ఉప్పలపాటి శ్రీకాంత్, సీనియర్ నాయకులు మొవ్వా సత్యనారాయణ, రఘునాథ్ రెడ్డి లతో కలిసి ఎమ్మెల్యే గాంధీ ముఖ్య అతిధిగా పాల్గొని ప్రారంభించారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే మాట్లాడుతూ, సీనియర్ నాయకులు ప్రసాద్ ఆధ్వర్యంలో మెడికవర్ హాస్పిటల్స్ సౌజన్యంతో ఏర్పాటు చేసిన ఈ ఉచిత మెగా వైద్య శిబిరం పేద ప్రజలకు ఎంతో మేలు చేస్తుందని అన్నారు. ఈ శిబిరంలో జనరల్ మెడిసిన్, గైనకాలజీ, పిల్లల వైద్యం, ఆర్థో, చర్మ, నేత్ర, ఈ ఎన్ టి, న్యూరాలజీ వంటి విభాగాలకు చెందిన నిపుణ వైద్యులు ఉచిత పరీక్షలు నిర్వహించడంతో పాటు ఉచిత మందులు కూడా అందించడం అభినందనీయమని పేర్కొన్నారు. ఈ శిబిరంలో 18 రకాల రక్త పరీక్షలు, బీపీ, షుగర్, గైనకాలజీ, ఆర్థో పరీక్షలు, ఈసిజి, ఈ ఎన్ టి , దంత, నేత్ర పరీక్షలు, ఎక్స్‌రే, అర్హులైన వారికి ఉచిత కళ్లజోడులు, మందులు వంటి సేవలను ఒకేచోట అందించడం ఎంతో మంచి కార్యక్రమమని గాంధీ గారు ప్రశంసించారు. ఈ కార్యక్రమంలో పాల్గొన్న వైద్యులను, పాస్టర్లను ఎమ్మెల్యే శాలువాలతో సన్మానించారు. ఆయన మాట్లాడుతూ, ఆరోగ్యం వ్యాపారంగా మారిన ఈ రోజుల్లో సామాజిక దృక్కోణంలో ఉచిత వైద్య శిబిరాలు ఏర్పాటు చేయడం ఎంతో గొప్ప విషయం అని, పేద ప్రజల ఆరోగ్యంపై ప్రభుత్వం ప్రత్యేక శ్రద్ధ చూపుతోందని తెలిపారు. పేదలకు నాణ్యమైన వైద్య సేవలను ఉచితంగా అందించడం మానవతా దృక్కోణంతో కూడిన సేవ అని అన్నారు. సీజనల్ వ్యాధులు రాకుండా పరిసరాలను పరిశుభ్రంగా ఉంచుకోవాలని సూచించారు. ఈ కార్యక్రమంలో నాయకులు, కార్యకర్తలు, కాలనీ వాసులు తదితరులు పాల్గొన్నారు.



# క్రిస్మస్ సంబరాలు పోస్టర్ ఆవిష్కరణ

పాస్టర్ ప్రభుదాస్ కి ఘన సన్మానం ప్రజా గొంతుక న్యూస్, (నవంబర్ 23)సూర్యాపేట : జిల్లా కేంద్రం లోని చర్చి కాంపౌండ్ లో సికింద్రాబాద్ సెంటినరీ బాప్టిస్ట్ చర్చ్ 150 సంవత్సరాల వార్షికోత్సవాలలో సూర్యాపేటకు చెందిన తెలంగాణ బాప్టిస్ట్ కన్వెన్షన్ వైస్ ప్రెసిడెంట్, స్థానిక సి బి సి సంఘ కాపరి రెవరెండ్ డాక్టర్ ఎం ప్రభుదాసుకి రాష్ట్ర బాప్టిస్ట్ సంఘాల స్థాయిలో లైఫ్ టైం అచీవ్మెంట్ అవార్డు ఇచ్చి మెమెంటోతో సన్మానించారు.ఆదివారం సూర్యాపేటలో వివిధ చర్చిల పాస్టర్లు ఏర్పాటు చేసిన ప్రత్యేక కార్యక్రమంలో పాస్టర్స్ జిల్లా చైర్మన్ మామిడి సాంసన్ మాట్లాడుతూ బాప్టిస్ట్ సంఘంలో సుదీర్ఘకాలం 41 సంవత్సరాలుగా పాస్టర్ గా పనిచేసిన వారికి లైఫ్ టైం అచీవ్మెంట్ అందుకోవడం సంతోషంగా ఉందని వారి సేవా జీవితం ఎందరికో మార్గదర్శకంగా ఉంటుందని వారిని కొనియాడారు, అనంతరం వారిని సూర్యపేట పాస్టర్లు సన్మానించారు. డిసెంబర్ 16 వ తారీకు జూనియర్ కాలేజ్ లో జరగబోయే క్రిస్మస్ సంబరాలు పోస్టర్ను పాస్టర్ ల సమక్షంలో ఆవిష్కరించారు. ఈ కార్యక్రమానికి ముఖ్యఅతిథిగా ప్రముఖ సినీ నటులు పాస్టర్ రాజా హాజరుకానున్నారు అని తెలిపారు. ఈ కార్యక్రమంలో పాస్టర్ లు,బిషప్ సాల్మన్ రాజు, మీసాల ప్రభుదాస్, డి పాల్, జాన్ మార్క్, గాబ్రియల్, సాయిని జాకబ్, సామ్యూల్ కిరణ్, పుల్లూరు డానియల్, బాబురావు, హజర్య, పుల్లూరు డానియల్, క్రిస్టియన్ మైనారిటీ నాయకులు పూర్ణ శశికాంత్ తదితరులు పాల్గొన్నారు.



# మహిళా సాదరికతకు నిర్ణయం

## తీసుకునే ప్రభుత్వం ఇందిరమ్మ ప్రభుత్వం

ఎమ్మెల్యే రేవూరి ప్రకాష్ రెడ్డిప్రజా గొంతుక ప్రతినిధి / పరకాల (నవంబర్ 23) :హనుమకొండ జిల్లా పరకాల పట్టణ కేంద్రంలోని ఎమ్మెల్యే క్యాంపు కార్యాలయం నందు ఇందిరమ్మ చీరలను పంపిణీ కార్యక్రమాన్ని పరకాల ఎమ్మెల్యే రేవురి ప్రకాష్ రెడ్డి ప్రారంభించారు పట్టణ కేంద్రంలోని ఎమ్మెల్యే క్యాంపు కార్యాలయం నందు పరకాల, నడికుడ, ఆత్మకూర్ మరియు దామెర మండలాల పరిధిలోని మహిళలకు పరకాల మండలాలలో ఇందిరమ్మ చీరలను పంపిణీ చేశారు.ఈ సందర్భంగా ఎమ్మెల్యే మాట్లాడుతూ...కోటి మంది మహిళలను కోటీశ్వరులుగా అభివృద్ధి చేయడమే లక్ష్యంగా కాంగ్రెస్ ప్రజా ప్రభుత్వం కృషి చేస్తోంది అని,ఆడబిడ్డలకు సారె పంపిణీ చేసిమన ముఖ్యమంత్రి మహిళలను గౌరవిస్తున్నారని అన్నారు.మహిళా సాధికారికత నిర్ణయం తీసుకునే ప్రభుత్వం ఇందిరమ్మ ప్రభుత్వం అని, మహిళలను గౌరవించుకునే పార్టీ కాంగ్రెస్ పార్టీ, మహిళా శక్తిని గౌరవించబడడమే ప్రధానమన్నారు. ఉచిత బస్సు సౌకర్యం మహిళలకు కల్పించిదన్నారు. పొదుపు ఆలోచన ద్వారా కుటుంబ ఆర్థిక పరిస్థితులను మార్పు తీసుకువచ్చే వ్యవస్థ మహిళా సంఘాల గ్రూపు వల్ల కలిగిందన్నారు. ఎవరి సహాయం లేకుండా మహిళలు వారికి వారే ఎదగాలనే ఉద్దేశం మహిళా గ్రూపులకు ఏర్పాటు అని, ఇబ్బందులు వచ్చిన మీరు మీరే అభివృద్ధి చెందాలన్నారు. కుటుంబ ఆర్థిక పరిస్థితులు మెరుగుపరచుకూని రాష్ట్ర, దేశ ఆర్థిక అభివృద్ధికి తోడ్పాటు కల్పించే మహిళా గ్రూపుల శక్తి అదే మహి శక్తి అన్నారు. మండల సమాఖ్య నాయకత్వంలో సోలార్ వ్యవస్థ ఏర్పాటు చేయడం వల్ల ఆర్థికంగా బలపడతాడని తెలిపారు. రేవంత్ అన్న నాయకత్వంలో మహిళా సంక్షేమానికి అధిక ప్రాధాన్యత ఇస్తున్నారని,2047 విజన్ మహిళా సాధికారికత సాధన అన్నారు.మహిళా శక్తి ఉప్పెనలా ముందుకు సాగాలి అని, ఎన్ని అడ్డంకులు వచ్చిన లక్ష్యం వైపు అడుగులు వేయాలన్నారు నీ ఉద్దేశంతోనే పరకాల మహిళా డైరీ ఏర్పాటుకు మహిళలపై పూర్తి నమ్మకంతో ఏర్పాటు చేస్తున్నామని ఇది అందరికీ స్ఫూర్తిదాయకం అన్నారు కార్యక్రమంలో మండల అధికారులు ప్రజాప్రతినిధులు కాంగ్రెస్ నాయకులు కార్యకర్తలు మహిళలు తదితరులు పాల్గొన్నారు.

# మొండికుంట సెంటర్లో పబ్లిక్ టాయిలెట్లు ఏర్పాటు చేయాలని సిపిఎం పార్టీ డిమాండ్




భద్రాద్రి కొత్తగూడెం జిల్లా అశ్వాపురం మండలం ప్రజా గొంతుక న్యూస్ నవంబర్/23అశ్వాపురం మండలం సిఐటి యు ఆఫీసులో సిపిఎం పార్టీ నాయకులు మాట్లాడుతూ మండలంలో మేజర్ పంచాయతీలు అయినటువంటి అశ్వాపురం మరియు మొండికుంట ప్రజలు ఎటు పోవాలన్నా అశ్వాపురం మండలం లోనికి వివిధ గ్రామాల నుంచి వచ్చి బస్సులు ఎక్కాల్సిన పరిస్థితి ఉంది అదేవిధంగా మొండికుంట సెంటర్లో రామచంద్రాపురం నెల్లిపాక తుమ్మలచెరువు వెంకటాపురం బిజీ కొత్తూరు కురాపల్లి కొత్తూరు వివిధ గ్రామాల నుంచి మొండికుంటకు సెంటర్కు వచ్చి ప్రయాణాలు చేసే పరిస్థితి ఉంది కనుక ఈ రెండు పంచాయతీల్లో వివిధ ప్రదేశాలకు వెళ్లే ప్రజలు 24 గంటలు ప్రయాణిస్తారు కనుక ప్రజా సౌకర్యార్థం ప్రజలకు ప్రజా టాయిలెట్లు నిర్మించాలని మన పినపాక నియోజకవర్గం ఎమ్మెల్యే వెంకటేశ్వర్లు మరియు మండల అభివృద్ధి అధికారులు ప్రజల సౌకర్యార్థం ప్రజాసమస్యలో భాగంగా ఈ గ్రామాల్లో ప్రజా టాయిలెట్లు ఏర్పాటు చేయాలని సిపిఎం పార్టీ మండల నాయకులు వ్యవసాయ కార్మిక సంఘం మండల నాయకులు దండి రాములు రైతు సంఘం మండల నాయకులు మండేపూడి సాంబశివరావు మాట్లాడుతూ మొండికుంట అశ్వాపురం మండలంలో ప్రజా టాయిలెట్లు ఏర్పాటు చేయాలని డిమాండ్ చేస్తున్నారు



# శాంతి, ప్రేమ, స్వచ్ఛమైన సేవలకు సత్యసాయిబాబా ప్రతిరూపం : ఎమ్మెల్యే గాంధీ

శేరిలింగంపల్లి ప్రతినిధి, నవంబర్ 23 (ప్రజాగొంతుక) : సత్యసాయి బాబా శతజయంతి సందర్భంగా మియాపూర్ డివిజన్ పరిధిలో శ్రీ సత్య సాయి సేవా సమితి ఆధ్వర్యంలో నిర్వహించిన మహా నారాయణ సేవ కార్యక్రమంలో ఎమ్మెల్యే గాంధీ, కార్పొరేటర్ ఉప్పలపాటి శ్రీకాంత్, సీనియర్ నాయకులు రఘునాథ్ రెడ్డిలు పాల్గొన్నారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే గాంధీ మాట్లాడుతూ సత్యసాయి బాబా శాంతి, ప్రేమ, స్వచ్ఛమైన సేవలకు ప్రతిరూపమని, కులం, మతం, ప్రాంతం, దేశాలకు అతీతంగా ఆయన మానవత్వాన్ని చాటిచెప్పారని ఎమ్మెల్యే గాంధీ అన్నారు. ప్రపంచమంతా ప్రేమను పంచారని, లక్షల మందిని సేవా మార్గంలో నడిపించారని ఎమ్మెల్యే గాంధీ తెలిపారు. మావన రూపంలో మనం చూసిన దైవమే సత్యసాయి. ఆయన శత జయంతి సందర్భంగా వారి సేవలను స్మరించుకోవడం అందరి అదృష్టం' అని అన్నారు.ప్రభుత్వాలు కూడా చేయలేని సేవలను బాబా గారు, వారి ట్రస్టు ద్వారా చేసి చూపించారు. ముఖ్యంగా ప్రతి వారూ చదువుకోవాలని ప్రభుత్వాలతో పోటీ పడి కేజీ టు పీజీ వరకు పేదలకు ఉచితంగా విద్యను అందించి వారి జీవితాల్లో వెలుగులు నింపారు. విద్య, వైద్య, తాగునీటి సౌకర్యం కల్పించడంలో ఎంతో కృషి చేశారు. జీవితంలో చివరి దశలో మరణం తప్ప వేరే మార్గం లేదని అనుకున్న దశలో ఎంతో మందిని బతికించి దేవుడిగా కొలువబడుతున్నారని ఎమ్మెల్యే గాంధీ అన్నారు. ఈ కార్యక్రమంలో శ్రీ సత్య సాయి సేవా సమితి ట్రస్ట్ సభ్యులు మరియు నాయకులు వాసిలి చంద్రశేఖర్ ప్రసాద్, మాధవరం గోపాల్ మరియు భక్తులు తదితరులు పాల్గొన్నారు.

RNI:TGTEL/25/A1032
ప్రత్యేక్ష
ప్రజా గొంతుక
తెలుగు దినపత్రిక
ఎడిటర్: గుండ రాజు
చీఫ్ ఎడిటర్: చింతల మధుకృష్ణ






## క్రమశిక్షణ, కష్టపడి చదివి, పట్టుదలతో ముందుకు

# సాగితే ఉన్నత శిఖరాలను అధిరోహించగలరు ఎమ్మెల్యే గాంధీ..

శేరిలింగంపల్లి ప్రతినిధి, నవంబర్ 23 (ప్రజాగొంతుక) : మాదాపూర్ డివిజన్ పరిధిలోని మాతృ శ్రీ నగర్ కాలనీలో ఉన్న బిష్మ డాక్టర్ అకాడమీ నిర్వహించిన నీట్ లాంగ్ టర్మ్ సక్సెస్ మీట్‌లోఎమ్మెల్యే ఆరెకపూడి గాంధీ ముఖ్య అతిథిగా పాల్గొన్నారు. ఈ కార్యక్రమంలో కార్పొరేటర్ ఉప్పలపాటి శ్రీకాంత్, సీనియర్ నాయకులు రఘునాథ్ రెడ్డి తదితరులు పాల్గొన్నారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే మాట్లాడుతూ, బిష్మ డాక్టర్ అకాడమీ సక్సెస్ మీట్‌లో పాల్గొనడం సంతోషంగా ఉందని తెలిపారు. డాక్టర్ కావాలని లక్ష్యంగా పెట్టుకున్న ప్రతి విద్యార్థి ఆశయాన్ని నెరవేర్చే విధంగా విద్యను అందించడం బిష్మ అకాడమీ ప్రధాన లక్ష్యమని ఆయన అభిప్రాయపడ్డారు. నీట్‌లో మంచి ర్యాంకులు సాధించి ప్రభుత్వ మెడికల్ కళాశాలల్లో సీట్లు పొందిన విద్యార్థులను ఆయన ప్రత్యేకంగా అభినందించారు. విద్యార్థులు క్రమశిక్షణ, పట్టుదలతో ముందుకు సాగి మంచి డాక్టర్లుగా ఎదిగి పేద ప్రజలకు సేవ చేయాలని ఆయన సూచించారు. తల్లిదండ్రులకు, సంస్కృతిక వాతావరణానికి మంచి పేరు తీసుకురావాలని ఆయన పిలుపునిచ్చారు. ఈ కార్యక్రమంలో సంఘ నాయకులు, ఉపాధ్యాయులు, విద్యార్థులు పెద్ద సంఖ్యలో పాల్గొన్నారు.

# సర్పంచ్,వార్డు సభ్యుల,రిజర్వేషన్ల లో అయోమయం గందరగోళం



హుజూర్ నగర్ మాజీ జెడ్పిటిసి కొప్పుల సైదిరెడ్డి ప్రజా గొంతుక న్యూస్ హుజూర్ నగర్ వార్డు సభ్యులు సర్పంచులరిజర్వేషన్లలో ప్రభుత్వం అనుసరించిన విధానం అయోమయం గందరగోళంగా ఉందని మాజీ జెడ్పిటిసి కొప్పుల సైదిరెడ్డి అన్నారు హుజూర్ నగర్ లో ఏర్పాటు చేసిన విలేకరుల సమావేశంలో వారు మాట్లాడుతూ సుప్రీంకోర్టు తీర్పు మరియు ప్రభుత్వం నియమించిన డెడికేషన్ కమీషన్ సిఫార్సుల మేరకు రిజర్వేషన్ మార్గదర్శకాలు రూపొందించబడ్డాయని చెప్తున్న ప్రభుత్వం సుప్రీంకోర్టు ప్రకారం ఎస్టి ఎస్సి బీసీలకు 50 శాతం సీట్లు కేటాయించాలి ఇందులో వార్డు సభ్యులకు ఎస్సీ ఎస్టీ బీసీలు అందరికీ ఎస్ఇఇపీసీ సర్వే 2024 ప్రకారం జనాభా లెక్కలను ప్రమాణికంగా తీసుకున్నారు కానీ ఎస్సీ ఎస్టీ సర్పంచుల రిజర్వేషన్ వచ్చేసరికి 2011 జనాభా లెక్కలను తీసుకున్నారు ఇది అన్ని వర్గాలను గందరగోళనికి గురిచేస్తుంది 2024 జనాభా లెక్కల ప్రకారం ఎస్సీ ఎస్టీల జనాభా లెక్కలు అందుబాటులో ఉన్నప్పటికీ ఎస్సీ ఎస్టీల సర్పంచ్ స్థానాలను రిజర్వ్ చేయడానికి 2011 జనాభా లెక్కలను తీసుకోవడం అర్థము లేని ఆలోచన విధానం అన్నారు కాంగ్రెస్ పార్టీ అసెంబ్లీ ఎన్నికల ప్రచారంలో మేము అధికారంలోకి వస్తే బీసీలకు 42 శాతం రిజర్వేషన్ ఇస్తామని కామారెడ్డి సభలో బిసి డిక్లరేషన్ ప్రకటించి నేడు బీసీలకు 42 శాతం రిజర్వేషన్లు ఇవ్వకపోగా ఉన్న 23 శాతం రిజర్వేషన్లు కూడా ఇచ్చే పరిస్థితి లేదన్నారు ఉదాహరణకు హుజూర్నగర్ నియోజకవర్గం లోని పాలకీడు మండలంలో 22 గ్రామ పంచాయతీలు ఉండగా అందులో7 ఎస్టి లకు 4 ఎస్సీలకు మిగిలిన 11 జనరల్ స్థానాలుగా ప్రకటించారు ఇందులో రాజ్యాంగబద్ధంగా బీసీలకు చెందవలసిన 23 శాతం రిజర్వేషన్ దక్కకపోవడం రాజ్యాంగ విరుద్ధం ఒక్కటి కూడా బీసీలకు కేటాయించకపోవడం ద్వారా బీసీలకు తీవ్ర అన్యాయం చేశారన్నారు గందరగోళంగా ఉన్న జీవో నెంబర్ 46 రద్దు చేయాలన్నారు ప్రభుత్వం ఈ రిజర్వేషన్లను మండలాన్ని యూనిట్ గా తీసుకున్నారా రెవిన్యూ డివిజన్ ను తీసుకున్నారా జిల్లాని యూనిట్ గా తీసుకున్నారా ఏ ప్రాతిపదికన తీసుకొని రిజర్వేషన్లు అమలు చేశారు అనేది ప్రజలు తెలియజేయాలన్నారు గ్రామపంచాయతీ ఎన్నికలు పార్టీలకు రహితంగా జరిగేటటువంటి ఎన్నికలు అందులో బీసీలకు 42% పార్టీపరంగా సీట్లు కేటాయిస్తామని ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి కాంగ్రెస్ ప్రభుత్వ పెద్దలు చెప్పటం బీసీలను నమ్మించి వంచించడమే అన్నారు బీసీలకు స్థానిక సంస్థల్లో 42 శాతం రిజర్వేషన్ ఇవ్వడం ఏమో కానీ ప్రస్తుతం ఉన్న 23 శాతం రిజర్వేషన్ లు కూడా దక్కేలా కనిపించడం లేదన్నారు గ్రామాల వారీగా చూసినప్పుడు వార్డుల ఎంపికలో కూడా ఇదే రకమైన అన్యాయం జరుగుతుందన్నారు గ్రామ పంచాయతీలలో అనుసరించిన రిజర్వేషన్ ప్రక్రియను మరోసారి సమీక్షించి బీసీలకు న్యాయం జరిగేలా చూడాలని ప్రభుత్వాన్ని కోరారు ఈ సమావేశంలో బీరస్ పార్టీ మండల ప్రధాన కార్యదర్శి సయ్యద్ అబ్దుల్ నబి మాజీ సర్పంచులు అద్దంకి సైదేశ్వర రావు గల్ల సైదులు మాజీ పిఏసిఎస్ చైర్మన్ కామిశెట్టి వెంకటేశ్వర్లు మండల నాయకులు షేక్ అలీ కట్ట సతీష్ మల్లెపల్లి నరసింహారావు కడియాల రమేష్ ఎండి ముజీబ్ తోట నరసింహారావు గండు సైదులు పాల్గొన్నారు




# డ్రగ్స్ నిర్మూలనకు వినూత్న ప్రచారం

ప్రజా గొంతుక న్యూస్, (నవంబర్ 23)సూర్యాపేట: మద్యం, డ్రగ్స్ తీసుకోవడం వల్ల అనారోగ్యం పాలవుతూ, అనేకమంది విలువైన ప్రాణాలు కోల్పోతున్నారని, సమాజంలో మార్పు తీసుకురావడానికి తన వంతు బాధ్యతగా ప్రభుత్వ ఉపాధ్యాయులు రాచకొండ ప్రభాకర్ గౌడ్ డ్రగ్స్ ను ప్రతి ఒక్కరు విడ నాడాలనే సంకల్పంతో వినూత్న రీతిలో డ్రగ్స్ నిర్మూలనే లక్ష్యంగా సూర్యాపేట జిల్లా మద్దిరాల మండలం రెడ్డి గూడెం గ్రామంలో ఆదివారం గంజాయి, మత్తు పదార్థాలకు వ్యతిరేకంగా యమధర్మరాజు వేషధారణలో ప్రచారం నిర్వహించారు.



# పూర్వ విద్యార్థుల ఆత్మీయ సమ్మేళనం

ప్రజా గొంతుక/మల్యాల మల్యాల మండల కేంద్రంలో జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలలో 1996-1997 బ్యాచ్‌కి చెందిన పదో తరగతి విద్యార్థుల ఆత్మీయ సమ్మేళనం కేజీఎన్ గార్డెన్స్ లో ఆ దివారం అంగరంగ వైభవంగా సంక్రాంతి సంబరాలు తలపించే విధంగా జరిగింది. పూర్వ విద్యార్థులంతా ఒకచోట చేరి గత స్మృతులను, జ్ఞాపకాలను నెమరు వేసుకున్నారు. ఒకరునొకరు ఆలింగనం చేసుకుని, ఆప్యాయంగా పలకరించుకున్నారు. తమ స్థితిగతులను ఒకరితో ఒకరు పంచుకున్నారు. పిల్లాపాపలతో కుటుంబ సమేతంగా ఉత్సాహంగా, ఉల్లాసంగా స్కూలు గ్రౌండ్‌లో కాలం గడిపారు. పదో తరగతి పాసై చాలా సంవత్సరాలు గడవడంతో ఆత్మీయ సమ్మేళనం నిర్వహించుకుని, విద్యార్థులంతా ఇలా కలుసుకోవడం వల్ల స్నేహాలు బలపడతాయని తెలిపారు. అనంతరం తమకు విద్యాబుద్ధులు నేర్పిన ఉపాధ్యాయులను విద్యార్థులంతా కలిసి మెమొంటోలతో, శాలువాలతో ఘనంగా సత్కరించారు. ఉపాధ్యాయులు మాట్లాడుతూ తాము విద్యాబుద్ధులు నేర్పిన చిన్నారులు తమను గుర్తించుకుని ఈ కార్యక్రమానికి ఆహ్వానించి సత్కరించడం మరపురానిదని అన్నారు. ఈ కార్యక్రమంలో 1996-1997 బ్యాచ్ విద్యార్థులు పాల్గొన్నారు.

# నడిరోడ్డుపై క్షుద్ర పూజలు కలకలం

# భయాందోళనలో ప్రజలు





ప్రజా గొంతుక ప్రతినిధి / ఆత్మకూర్ (నవంబర్ 23) :హనుమకొండ జిల్లా ఆత్మకూరు మండలం హనుమకొండ నుండి ములుగు హైవే లో శాయంపేట మండలం పత్తిపాక క్రాస్ రోడ్ వద్ద గుర్తు తెలియని వ్యక్తులు నడిరోడ్డుపై క్షుద్ర పూజలతో అన్నం ముద్దలకు కొబ్బరికాయలకు పసుపు పట్టించి క్షుద్ర పూజలు చేసిన ఆనవాళ్లు కనిపించిన సంఘటన ప్రజా గొంతుక క్లిక్ మనిపించింది అలాగే నడిరోడ్డుపై మేక పిల్లను బలి బలిచి అక్కడే సంచిలో పెట్టి వదిలేసి నడిరోడ్డుపై దర్శనం ఇచ్చిన సంఘటన ప్రజల్లో భయాందోళనకు గురిచేశాయి క్షుద్ర పూజల ఆనవాళ్లు రోడ్డుపై వెళ్లే ప్రయాణికులకు సాయక్ కూలి పనులకు వెళ్లే కూలీలకు ప్రజలకు తీవ్ర భయాందోళనకు గురి చేశాయి మరియు ఆత్మకూరు మండలం నీరుకుల్లా క్రాస్ రోడ్డుపై పత్తిపాక క్రాస్ రోడ్డు పై వారానికి ఒకటి రెండు సార్లు ఇలాంటి సంఘటనలకు పాల్పడడం ప్రజలు భయాందోళనకు గురి కావడం రోడ్డుపై వెళ్లాలంటే భయం వేస్తుందని ప్రజలు ఆవేదన వ్యక్తం చేస్తూ ఇలాంటి సంఘటనలను పాల్పడుతున్న వారికి గుర్తించి అధికారులు సీసీ కెమెరాలు ఏర్పాటు చేసి వారిని గుర్తించి కఠిన చర్యలు తీసుకొని క్షుద్ర పూజలు నుండి ప్రజలకు స్థానికులకు ప్రయాణికులకు ఇలాంటి సంఘటనల నుండి విముక్తి కలిగించాలని ప్రజలు కోరుతున్నారు.


ప్రజా గొంతుక
తెలుగు దినపత్రిక

సారూ.. నీటికొరత తీర్చండి

అంగడి బజార్ కిందిగేరిలో నీళ్ల కోసం గ్రామస్తుల తీవ్ర ఇబ్బందులు. మాజీ వార్డ్ మెంబర్ మోత్కూర్ వెంకటేష్. కుల్కచర్ల,ప్రజా గొంతుక న్యూస్ : వికారాబాద్ జిల్లా కుల్కచర్ల మండల కేంద్రంలో ప్రజలు పానీ



# ప్రజా గొంతుక దినపత్రిక ఎఫెక్ట్

గ్రామ ప్రజలకు తాగునీరు అందించి ప్రజల గొంతు తడిపిన అధికారులు.

కుల్కచర్ల,ప్రజా గొంతుక (ఘంటసాల పెంటయ్య): వికారాబాద్ జిల్లా కుల్కచర్ల మండల కేంద్రంలోని కిందిగిరి అంగడి బజార్లో అదేవిధంగా వడ్డేరి కాలనిలో గత మూడు రోజుల నుండి మంచినీరు అందక ప్రజలు అనేక ఇబ్బందులు ఎదుర్కొన్నారని శనివారం ప్రజా గొంతుక దినపత్రికలో “సారూ నీటి కొరత తీర్చండి”అనె శీర్షిక నీటి సమస్యపై వార్త రాయడంతో ప్రజా గొంతుక దినపత్రిక ఎఫెక్ట్ వల్ల ప్రభుత్వ అధికారులు వెంటనే ప్రజలకు మంచినీరు సరఫరా చేయడం జరిగింది.ప్రజా గొంతుక దినపత్రిక వార్త ప్రచురితం కావడంతో ప్రజల దాహం తీరిందని గ్రామ ప్రజలు దినపత్రికను కొనియాడడం జరిగింది.ప్రజా సమస్యలను వెంటనే పరిష్కారం మార్గంలో నడిపిస్తున్నటువంటి ప్రజా గొంతుక దినపత్రిక యాజమాన్యానికి,మండల రిపోర్టర్ కు ప్రత్యేకంగా గ్రామ ప్రజలు కృతజ్ఞతలు తెలిపారు.

# క్రీడలతో విద్యా,ఉపాధి అవకాశాలు.....ఎమ్మెల్సీ కోటిరెడ్డి



ప్రజా గొంతుక న్యూస్ ప్రతినిధి/ షేక్ షాకీర్: హాలియా:
నవంబర్:23నల్లగొండ జిల్లా:నాగార్జునసాగర్ నియోజకవర్గం.హాలియా పట్టణ కేంద్రంలో.టైం స్కూల్ నందు.నల్లగొండ జిల్లా స్కూలు గేమ్స్ ఫెడరేషన్ ఆధ్వర్యంలో..నిర్వహించిన69వ రాష్ట్ర స్తాయి నెట్ బాల్ టోర్నమెంట్ బహుమతుల ప్రధానోత్సవ కార్యక్రమానికి ముఖ్యఅతిథిగా హాజరైన....నల్లగొండ జిల్లా శాసనమండలి సభ్యులు యం.సి కోటిరెడ్డి ఈ సందర్భంగా.అండర్ 17,69 వ రాష్ట్రస్థాయి పోటీలు హాలియా పట్టణంలో నిర్వహించడం చాలా సంతోషకరమని, యువత క్రీడల్లో రాణించాలని, క్రీడలతో విద్య, ఉపాధి అవకాశాల్లో మెరుగైన ఫలితాలు సాధించవచ్చు అని అన్నారు. ప్రతిభ గల క్రీడాకారులకు మంచి భవిష్యత్తు ఉంటుందని క్రీడాకోటలో ఉద్యోగ అవకాశాలు సాధించవచ్చు అని అన్నారు. క్రీడలు మానసికల్లో సానికి దోహదపడతాయని గెలుపు, ఓటములు సహజమని ఓడిన జట్టు గెలుపు కోసం శ్రమించాలన్నారు. తదనంతరం క్రీడలు నిర్వహించిన నల్లగొండ జిల్లా స్కూల్ గేమ్స్ ఫెడరేషన్ నిర్వాహకులను అభినందించారు. ఈ రాష్ట్ర స్థాయి నెట్ బాల్ టోర్నమెంట్ పోటీలలో బాలుర విభాగంలో మొదటి బహుమతి సాధించిన ఖమ్మం జట్టుకు మరియు ద్వితీయ బహుమతి పొందిన నల్లగొండ జిల్లా జట్టుకు,తృతీయ బహుమతి పొందిన మహబూబ్ నగర్ జట్లకు బహుమతులు ప్రధానం చేశారు. బాలికల విభాగంలో నల్లగొండ జిల్లా జట్టు ప్రథమ,ఖమ్మం ద్వితీయ,హైదరాబాద్ తృతీయ స్థానంలో గెలుపొందారు.వారందరికీ శుభాకాంక్షలు తెలియజేశారు.తదనంతరం....ముఖ్యఅతిథిగా విచ్చేసిన ఎమ్మెల్సీ గారిని ఎస్ జి ఎఫ్ నిర్వాహకులు మరియు టైం స్కూల్ యజమాన్యం శాలువాతో ఘనంగా సత్కరించారు. ఈ కార్యక్రమంలో.ఎస్ జి ఎఫ్ నల్లగొండ జిల్లా సెక్రెటరీ డి.విమల,అబ్జర్వర్ కృష్ణ,కన్వీనర్ రమణ,పీడీలు వెంకట్రాంరెడ్డి,పి.ఈ.టి.లు షహిద్,ఎల్లయ్య,టైంస్కూల్ కరస్పాండెంట్లు,కోటిరెడ్డి, మంద నరేందర్ రెడ్డి, మరియు పీడీలు,పి.ఈ.టి లు,క్రీడాకారులు,తదితరులు పాల్గొన్నారు.

RNI:TGTEL/25/A1032
ప్రత్యక్ష
ప్రజా గొంతుక
తెలుగు దినపత్రిక
ఎడిటర్: గుండ రాజు
చీఫ్ ఎడిటర్: చింతల మధుకృష్ణ
సోమవారం24నవంబర్2025



# మహిళల సంతోషమే కాంగ్రెస్ ప్రభుత్వ లక్ష్యం....

## ఇందిరమ్మ మహిళా శక్తి చీరల పంపిణీ

**ప్రజా గొంతుక బచ్చన్నపేట మండలం** జనగామ జిల్లా, జనగామ నియోజకవర్గం బచ్చన్నపేట మండలంలోని గోపాల్ నగర్ గ్రామంలో తెలంగాణ ప్రభుత్వం మహిళా ఉన్నతి తెలంగాణ ప్రగతి ఇందిరా మహిళా శక్తి చీరల పంపిణీ కార్యక్రమంలో గ్రామ శాఖ అధ్యక్షుడు గణపురం నాగేష్ కాంగ్రెస్ పార్టీ నాయకులతో కలిసి పాల్గొని మహిళలకు చీరల పంపిణీ చేయడం జరిగింది. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ కాంగ్రెస్ ప్రభుత్వంలో మహిళలకు పెద్దపీట వేయడం జరిగిందని , మహిళలు ఎదిగినప్పుడే ఆ కుటుంబం ఆర్థికంగా లాభపడి సంతోషంగా జీవిస్తారని, మహిళల కోసం అనేక సంక్షేమ పథకాలు కాంగ్రెస్ ప్రభుత్వం ప్రవేశపెట్టిందని ఇది నిరుపేద ప్రజల ప్రభుత్వమని తెలియజేశారు. ఈ కార్యక్రమంలో కొడ్వటూర్ డైరెక్టర్ వల్లాల సత్యనారాయణ,నాయకులు గ్రామ శాఖ ఉపాధ్యక్షుడు నీల జంపయ్య, గంగరబోయిన మహేందర్, చింతల కర్ణాకర్, గంగరబోయిన ఐలయ్య, పులుగం నాగభూషణం, పస్తం పోషయ్య, సంతోష్ ,వివో మంగళపల్లి భాగ్యలక్ష్మి, మిన్నలాపురం శాంతి, సిఏ అంబికా రూప, మహిళలు, తదితరులు పాల్గొన్నారు.

# డిసిసి నూతన అధ్యక్షురాలికి

# హార్దిక శుభాకాంక్షలు

## వ్యవసాయ మార్కెట్ మాజీ చైర్మన్ మాసాపేట రవీందర్ రెడ్డి



**ప్రజా గొంతుక బచ్చన్నపేట మండలం** జనగామ జిల్లా, డిసిసి అధ్యక్షురాలుగా, నూతనంగా నియామకం అయినా ఉమ్మడి వరంగల్ జిల్లా మాజి జిల్లా పరిషత్ చైర్ పర్సన్ శ్రీమతి లకావత్ ధన్వంత్, లక్ష్మి నారాయణ కి వ్యవసాయ మార్కెట్ మాజీ చైర్మన్ మాసపేట రవీందర్ రెడ్డి హృదయ పూర్వక శుభాకాంక్షలు తెలియజేశారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ వారు మహిళా నాయకత్వానికి కాంగ్రెస్ ప్రభుత్వం పట్టం కట్టిందని అన్నారు. జడ్పీ చైర్మన్ గా ఉన్నప్పుడు బచ్చన్నపేట మండలంలో అనేక అభివృద్ధి కార్యక్రమాలు చేపట్టడం జరిగిందని, నక్కవానిగూడెం నారాయణపురం సదాశివపేట గ్రామాలకు బ్రిడ్జిలు,మెటల్ రోడ్ (కంకర రోడ్) మంజూరు చేయించి, మండల అభివృద్ధికి కృషి చేసిన బడుగు బలహీన వర్గాల ఆశాజ్యోతి అని వారి నాయకత్వంలో జనగామ జిల్లా ,నియోజకవర్గం, మరింత అభివృద్ధి చెందబోతుందని వారి నాయకత్వంలో పార్టీని మరింత బలోపేతం చేయడానికి కాంగ్రెస్ కార్యకర్తలు అందరూ కృషి చేస్తారని తెలియజేశారు. బీదల పక్షాన పోరాడే ధైర్యం గల మహిళ అని గుర్తించి డిసిసి అధ్యక్షురాలుగా నియమించిన కాంగ్రెస్ పార్టీకి, సీఎం రేవంత్ రెడ్డి, మహేష్ కుమార్ గౌడ్ కుప్రత్యేకధన్యవాదాలుతెలియజేశారు. అదేవిధంగా డాక్టర్ లక్ష్మీనారాయణ జనగామ జిల్లా ప్రాంత ప్రజలకు వైద్య ,ఆరోగ్య సేవలు అందించిన గొప్ప వైద్యుడు అని ,వారి నాయకత్వంలో జనగామ జిల్లా కాంగ్రెస్ పార్టీ ముందుకు సాగుతుందని వారికి శుభాకాంక్షలు తెలియజేశారు.

## ఆడబిడ్డల అందరికీ చీరలు అందించాలి

### సర్పంచుల పోరం మండలం మాజీ అధ్యక్షుడు గంగం సతీష్ రెడ్డి



**ప్రజా గొంతుక బచ్చన్నపేట మండలం** కాంగ్రెస్ ప్రభుత్వం తెలంగాణ ఆడబిడ్డల పట్ల పక్షపాతం చూపెడుతూ మహిళా సంఘాల గ్రూపులకు మాత్రమే ఇందిరమ్మ చీరలు అందిస్తూ మిగతా వారికి ఇవ్వకపోవడం పక్షపాతమే అని మిగతా మహిళలు కూడా తెలంగాణ ఆడబిడ్డలేని సీఎం రేవంత్ రెడ్డి గుర్తుంచుకోవాలని సర్పంచుల పోరం మండల మాజీ అధ్యక్షుడు గంగం సతీష్ రెడ్డి అన్నారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ బిఆర్ఎస్ ప్రభుత్వంలో పది సంవత్సరాలు బతుకమ్మ చీరల కింద బతుకమ్మ పండుగకు ముందు రోజులలోనే ఇంటింటికి ప్రతి ఆడబిడ్డకు చీరలను పంపిణీ చేసి అందించామని, నేడు కాంగ్రెస్ ప్రభుత్వం సహాయంలో మహిళా సంఘాల మహిళలకు మాత్రమే అందించి మిగతా వారికి ఇవ్వకపోవడం విడ్డూరంగా ఉందని అన్నారు. వారు కూడా కాంగ్రెస్ ప్రభుత్వానికి ఓటు వేసిన రోజులను కాంగ్రెస్. పార్టీగుర్తుంచుకోలేకపోతుందని వారికి వెంటనే చీరల పంపిణీ చేసి అందరికీ చీరలను అందించాలని కోరారు. ఇలాగే కాంగ్రెస్ పార్టీ ధోరణి కొనసాగితే రానున్న స్థానిక సంస్థల ఎన్నికలలో మహిళలు బుద్ధి చెప్తారని హెచ్చరించారు.

## కోటి మంది మహిళలను కోటీశ్వరాలను చేస్తాం

### మాజీ ఎంపీటీసీ మొహమ్మద్ మసూద్



**ప్రజా గొంతుక బచ్చన్నపేట మండలం,** అలింపూర్ గ్రామము లో మాజీ ఎంపీటీసీ మొహమ్మద్ మాసూద్ అద్వర్యం లో రాష్ట్ర ప్రభుత్వామ్ తలపెట్టిన ఇందిరా మహిళా శక్తి స్వయం సహాయక సంఘాల మహిళలకు చీరల పంపిణి చేశారు .అయన మాట్లాడుతూ ప్రజా ప్రభుత్వం ప్రజల శ్రేయస్సు కు పనిచేస్తుంది, రెండు వందల యూనిట్ల కరెంట్ ఫ్రీ, ఇందిరమ్మ ఇండ్లు, రేషన్ కార్డులు లాంటి సంక్షేమ పథకాలు ఇస్తుందన్నారు రాబోయే స్థానిక సంస్థల ఎన్నికల్లో కాంగ్రెస్ పార్టీ అభ్యర్థులను గెలిపించాలన్నారు. ఈ కార్యక్రమం లో కాంగ్రెస్ పార్టీ మండల ఉపాధ్యక్షులు జ్యోతి భాస్కర్, గ్రామ శాఖ అధ్యక్షులు పాకాల కరుణాకర్, యాదగిరి ఏపీఎం రవి ,సి ఏ లు సదానందం, నర్సిములు వి ఓ ఏ లలిత, గ్రామైక్య సంఘం అధ్యక్షులు స్వర్ణలత, భాగ్యమ్మ, స్వాతి ఇంకా గ్రామ మహిళలు పాల్గొన్నారు.